



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శనివారం 28, జూన్, 2025





# శ్రీరాముని సాక్షిగా.. "0" దందా

- జీఎస్టీ కట్టకుండా ప్రభుత్వ ఖజానాకు గండి
- అటు ప్రభుత్వాన్ని... ఇటు గిరిజనులను దోచేస్తున్న వస్త్ర వ్యాపారులు
- తెల్ల కాగితాలపైనే రాతలు... కంప్యూటర్ బిల్లులు ఇవ్వరు
- అధిక ధరలతో కూడిన స్టిక్కర్లు... పైగా ఫిక్స్డ్ రేట్లు
- జీఎస్టీ కట్టకుండా ప్రభుత్వ ఖజానాకు గండి
- సేల్స్ టాక్స్ వారున్నట్టా... లేనట్టా..?

వివరాలు 2లో..

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) :** దోచుకునే వారికి... దగా చేసే వారికి ఇది పుణ్య స్థలమా... లేక సాక్షాత్తు శ్రీ రాముడు అడుగు పెట్టిన పవిత్ర స్థలమా... అనే తారతమ్యాలుండవేమో... అసలు వారికి మంచి పనులు చేస్తే స్వర్గానికి, తప్పుడు పనులు చేస్తే నరకానికి వెళతారనే విశ్వాసం ఉందో లేదోననే అనుమానాలు, సందేహాలు కలగకమానవు. తెలంగాణ రాష్ట్రంలోనే ఏజెన్సీ జిల్లాగా భద్రాద్రి కొత్తగూడెం పేరున్నది. ఈ జిల్లాలో అత్యధిక శాతం గిరిజనులు, వెనుక బడిన తెగలవారు నివసిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంపై కన్ను వేసినా కొంతమంది వస్త్రాల వ్యాపారస్తులు గిరిజనుల అమాయకత్వాన్ని అవసరాన్ని పసి గ ట్టి ఇష్టారాజ్యముగా వారు దోసుకుంటున్నారు. ఇక వీరిని వివిధ రంగాల వ్యాపారస్తులు బురిడీ కొట్టించడంలో సిద్ధ హస్తులే అని చెప్పాలి. అదెలాగో వివరాల్లోకి వెళ్లాల్సిందే మరీ.





# సీజనల్ వ్యాధులుపై జర పైలం..

- సరైన జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులు దూరం....
- చింతకాని వైద్యాధికారి ఎండి అల్తాఫ్

**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** వానలు కురుస్తున్నాయి.. వాతావరణ మార్పుల కారణంగా అనేక సమస్యలు చుట్టుముడతాయి. ఈ సమయంలో వ్యాధులు సంక్రమించనుండడంతో చాలా మంది ఇబ్బందులు పడే అవకాశముంది. సరైన జాగ్రత్తలు పాటిస్తే వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చు. ఒక సీజన్ నుంచి మరో సీజన్‌లోకి ప్రవేశించే ముందు రకరకాల ఇన్‌ఫెక్షన్లు మానవ శరీరంపై దాడి చేస్తాయి. వాతావరణం చల్లగా ఉండటంతో వైరస్‌లు పెరిగే అవకాశం ఉంటుంది. దీంతో ఈ సీజన్‌లో వైరల్ ఇన్‌ఫెక్షన్లు, జ్వరాల ప్రమాదం తీవ్రంగా ఉంటుంది. ప్రతి పదిమందిలో నలుగురికి జలుబు, ఇద్దరికి జ్వరంతో కూడిన వైరల్ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. వైరల్ జ్వరాలు అకస్మాత్తుగా సోకుతాయి. తీవ్రత ఎక్కువగా ఉంటుంది.



2లో



# ప్రభుత్వ పాఠశాలలపై చులకన భావం చెరపాలి

- ప్రైవేటు వద్దు - ప్రభుత్వమే ముద్దు
- తల్లిదండ్రులకు పూర్తి నమ్మకం కలిగించాలి
- ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయురాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** 2025 - 26 విద్యా సంవత్సరం మొదలయ్యింది. జూన్ 12 నుండి పాఠశాలలో పునః ప్రారంభం అయ్యాయి. తమ పిల్లలను ఏ పాఠశాలలో చేర్పిస్తే బాగుంటుందని తల్లిదండ్రులు ఆలోచనలో పడ్డారు. ఒకవైపు ప్రవేటు పాఠశాలల సిబ్బంది మా పాఠశాలలో చేర్పించాలని వారి గత ప్రతిభ ప్రమాణాలను చూపిస్తూ పిల్లల తల్లిదండ్రులను ఆకర్షించి విజయం సాధిస్తున్నారు.

2లో

# నిబంధనలకు విరుద్ధంగా స్టోన్ క్వారీ అక్రమ తవ్వకాలు



- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ దందా
- అనుమతులు ఒక చోట పొంది తవ్వకాలు మరొక చోట
- ఓ క్వారీ యజమానికి గతంలో రూ 21.69 కోట్ల జరిమానా
- ఐదేళ్లుగా సీతారామ కెనాల్ సమీపంలో కొనసాగుతున్న అక్రమ పర్వం?

3లో

# శ్రీరాముని సాక్షిగా.."O" దందా

మొదటి పేజీ తరువాయి

భద్రాచలంలో వెలసిన బట్టల షాపులకు అమాయకమైన గిరిజనులు, సామాన్య ప్రజలు వెళితే చాలు వారిని హోల్ సెల్ వ్యాపారం పేరుతో జీఎస్టీ బిల్లుకు బదులుగా కొటేషన్ బిల్లులను అంటగడుతూ నిలువున దోచేస్తున్నారు. అదెలాగంటే... అధిక ధరలతో కూడిన స్టిక్కర్లు... పైగా ఫిక్స్ రేట్లతో జేబులు గుల్ల చేస్తున్నారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు.. అది కూడా ఎక్కడో కాదండోయ్ సాక్షాత్తు శ్రీ సీతారామ చంద్ర స్వామి వార్ల పుణ్య క్షేత్రం పరిసర ప్రాంతమైన మన భద్రాచలం పట్టణంలోనే జరుగుతోంది.

### తెల్ల కాగితాలపైనే రాతలు... కంప్యూటర్ బిల్లులు

కస్టమర్ దేవుళ్లకు బట్టలు కొనుగోలు చేసిన తర్వాత బిల్లులు ఇవ్వమని అడిగితే ముక్కున వేలేసుకోవాల్సిందే. ఎందుకంటే వారు తెల్ల కాగితాలపైనే చేత్తో రాసి మమా అనిపిస్తున్నారు. ఒక్కోసారి అయితే కొంతమంది




అమాయక గిరిజనులు షాపింగ్ ముగించుకొని వస్త్ర వ్యాపారీ నోటితో ఎంత చెబితే అంతా డబ్బులు కట్టేసి వెళ్లిపోతున్నారు. అసలైతే కంప్యూటర్ ద్వారా బిల్లులు కొడితే ప్రభుత్వానికి జీఎస్టీ కట్టాల్సి ఉంటుంది. ఆ జీఎస్టీ బాధ నుంచి తప్పించుకోవడానికి చేస్తున్న అక్రమార్గమని తేటతెల్లమవుతోంది. ఇటు తెల్ల కాగితాలపై బిల్లులు రాసి కంప్యూటర్ పై బిల్లులు కొట్టకుండా అటు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కొన్ని కోట్ల రూపాయలు దండుకుంటు ఏజెన్సీ ప్రాంతంలో వ్యాపారాలు ఇష్టానుసారముగా కొనసాగిస్తూ న్నారని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి.

### సేల్స్ టాక్స్ వారున్నట్టా... లేనట్టా...?

భద్రాచలంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వస్త్ర వ్యాపారులపై కొరడా ఝళిపించాల్సిన సంబంధిత సేల్స్ టాక్స్ వారు చూసి చూడనట్టుగా వదిలేయడం తనిఖీలు నిర్వహించకపోవడం వెనుక మతలబు దాగుందని కొన్ని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నా యి.. ఇకపోతే ఈ కమర్షియల్ టాక్స్ శాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి నెలనెలా వారి వాటా అందుతుందని, అందుకే వారు బట్టల వ్యాపారులు ఆడిందే ఆట... పాడిందే పాటగా ప్రభుత్వానికి జీఎస్టీ చెల్లింపులు చేయకుండా వారి వ్యాపారాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతుందని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి .. అసలు ఆ శాఖ వారు ఉన్నట్టా... లేనట్టనే అనుమానాలు, సందేహాలు రేకెత్తుతున్నాయి. సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడటం, తనిఖీలు చేయకపోవడం వస్త్ర వ్యాపారులకు కలిసొచ్చినట్లయిందనే చెప్పవచ్చు. ఏది ఏమైనా ఏ శాఖ వారైన తమ పని తాము నిజాయితీగా చేసుకుంటూ పోతే అమాయక గిరిజనులతో పాటు సాధారణ ప్రజలకు కూడా మేలు జరుగుతుందని ప్రజా,గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

### అధికారులు ఏమంటున్నారంటే..!?

కొనుగోలుదారుకు ఇన్వాయిస్ బిల్లులు ఇవ్వటం లేదని వ్యాపారస్తునిపై తమ కార్యాలయంలో లిఖిత పూర్వక ఫిర్యాదు ఇచ్చినట్లయితే సంబంధిత వ్యాపారస్తునిపై వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.

# సీజనల్ వ్యాధులుపై జర పైలం..

మొదటి పేజీ తరువాయి

ఒక్కోసారి 102 డిగ్రీల జ్వరం ఉంటుంది. తీవ్రమైన తలనొప్పి, ఒళ్లు నొప్పుల మధ్య రోగి నిస్సత్తువగా మారిపోతారు. కొందరిలో ఒంటిపై దుద్దుర్లు, వాంతులు, అరుదుగా విరేచనాలూ వంటి లక్షణాలు కనిపిస్తాయి. మరికొందరిలో జలుబు వంటి లక్షణాలేవీ లేకుండానే జ్వరాలు వస్తుంటాయి. సాధారణంగా వీటిని విషజ్వరాలు అంటారు. వాటంతట అవే తగ్గిపోయే సాధారణ వైరల్ జ్వరాలు కూడా కొన్ని ఉన్నాయి. తప్పనిసరిగా చికిత్స తీసుకోవాల్సిన మలేరియా, డెంగీ, చికున్‌గున్యా వంటివి ఈ ఫీవర్ కిందకే వస్తాయి.

### ప్రభావం

శరీరంలోని కణాలపై వైరస్ దాడిచేస్తుంది. వైరల్ ఫీవర్‌తో ముఖ్యంగా శ్వాస వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. వైరస్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంటే నరాలపై దాడిచేస్తుంది. దీంతో పలు రకాల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనాల్సి వస్తుంది. రోగి బలహీనంగా మారి ఆహారం పూర్తిగా తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది.

### వైరల్ ఫీవర్ రావడానికి కారణం

వైరల్ ఫీవర్ గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. కొన్నిసార్లు శ్వాస నాళాల ద్వారా కూడా వ్యాపిస్తుంది. కలుషిత నీరు, ఆహారం తీసుకున్నప్పుడు కూడా వైరల్ ఫీవర్స్ విజృంభిస్తాయి. చల్లదనం తీవ్రత పెరుగడంతో రక్త నాళాలు కుంచించుకుపోతాయి. దీంతో రక్త సరఫరా నెమ్మదిస్తుంది. రక్తంలో ఉండే తెల్ల రక్త కణాలు సంఖ్య క్రమంగా తగ్గడంతో శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. ఇన్‌ఫెక్షన్లు, జ్వరాలు, పిల్లల్లో చాలా త్వరగా వ్యాప్తి చెందే అవకాశమున్నందున జాగ్రత్తగా చూసుకోవాలి.

### లక్షణాలు..

ఒళ్లు నొప్పులు, జ్వరం, నీరసం, ఒంటిపై దుద్దుర్లు, వికారం, తలనొప్పి, ఆకలి మందగించడం, గొంతు నొప్పి, ముక్కు కారడం, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తాయి. లక్షణాల తీవ్రత తగ్గడానికి వ్యాధి నుంచి ఉపశమనం కలుగడానికి మాత్రమే మందులు ఉపకరిస్తాయి. వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వైరల్ ఫీవర్ ఇన్‌ఫెక్షన్ చాలా త్వరగా వ్యాప్తి చెందుతుంది. ఆహారం షేర్ చేసుకోకపోవడం మంచిది. చల్లదనం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వానలో వెళ్తే గొడుగు, రెయిన్‌కోట్స్ తప్పనిసరిగా వాడాలి. కాచి, చల్లార్చిన నీటిని తాగాలి. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలి. పిల్లలకు పండ్లు ఎక్కువగా తినిపించాలి., నూనె పదార్థాలు ఎక్కువగా వాడొద్దు. వానలో తడిసినప్పుడు జలుబు, గొంతునొప్పిలాంటివి వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ప్రథమ చికిత్స వైరల్ ఫీవర్‌కు సంబంధించిన లక్షణాలు రెండు, మూడు కనిపించిన రోగికి ఎక్కువగా నీళ్లు తాగించాలి. దీంతో శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉంటుంది. రోగికి తగినంత విశ్రాంతి ఇవ్వాలి. తేలికపాటి ఆహారం ఇవ్వాలి. ముఖ్యంగా రోగి ఆందోళనకు గురికాకుండా చూసుకోవాలి. తాజా కొత్తిమీరతో చేసిన టీ, మెంతి వాటర్ తాగించాలి. దీంతో వైరస్ నాశనం అవుతుంది. పెద్దవాళ్లకైతే గంజి తాగించడం మంచి పద్ధతి. ఇది వైరస్‌ను ఎక్కువకాలం బతకనివ్వదు.

### సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఏం డి డాక్టర్ అల్తాఫ్..... చింతకాని మండల వైద్యాధికారి



ఎలాంటి జ్వరం వచ్చినా అశ్రద్ధ చేయకుండా వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. వైద్యుల సలహాల మేరకే మందులు వాడాలి. దోమ తెరలను వినియోగించాలి. పూల కుండీలు, ఎయిర్‌కూలర్ల నీటి గొట్టాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. చల్లటివి కాకుండా వేడి పదార్థాలను ఆహారంగా తీసుకోవాలి. కాచి చల్లార్చిన నీటిని తాగాలి. వైరల్ ఇన్ఫెక్షన్లు జ్వరాలకు రావలసిన మందులు అందుబాటులో ఉన్నాయని ఎవరికైనా పై లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే ఆస్పత్రికి వచ్చి వైద్యం చేయించుకోవాలని డాక్టర్ ఎం డి అల్తాఫ్ అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలపై చులకన భావం చెరపాలి

మొదటి పేజీ తరువాయి

మండల పరిధిలో దాదాపుగా అధిక శాతం తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పించేందుకే మొగ్గు చూపుతున్నారు. ఇదిలా ఉండగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాల కోసం విద్యా శాఖ, ఆయా పాఠశాలల సిబ్బంది తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. అయినా పూర్తిస్థాయిలో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ఆసక్తి కనపరచడం లేదని తెలుస్తుంది. అందుకు ప్రభుత్వ పాఠశాలల పనితీరు పై అనేక రకాల అనుమానాలు, అపోహలు గ్రామాల్లోని ప్రజలకు ఉన్నాయి. ప్రభుత్వం పిలుపుతో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి చైతన్య పరిచే ప్రయత్నాలు విద్యాశాఖ చేపట్టింది. ఒకటి రెండు గ్రామాను మినహాయించి పూర్తిస్థాయిలో బడిబాట కార్యక్రమం ద్వారా ఫలితం సాధించలేదన్న విమర్శలు సర్వత్ర వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు విద్యాశాఖ చేసే ప్రయత్నాలు పూర్తి స్థాయిలో సాధించకపోవడం, తల్లిదండ్రులలో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ఆసక్తి చూపకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయని మేధావులు, విద్యావంతులు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, పౌష్టిక ఆహారం, ప్రభుత్వం అందిస్తున్నా గ్రామాల్లో క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బడిబాట కార్యక్రమాన్ని కొందరు మొక్కుబడిగానే నిర్వహించారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఉపాధ్యాయులు, వారి బంధువుల పిల్లల్ని పాఠశాలలో చేర్పించి మా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించమంటే ఎలా అని గ్రామాల్లోని తల్లిదండ్రుల్లో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో పూర్తి అర్హత పొందిన అధ్యాపకులును ఉంటారు. అయినా విద్యా ప్రమాణాల్లో ప్రైవేటు పాఠశాలల కంటే వెనుకబడి పోతున్నాయి. కొందరు ఉపాధ్యాయుల బాధ్యతరాహిత్యం, నిర్లక్ష్య వైఖరి తల్లితండ్రులు మా పిల్లలపై ఉన్న ప్రేమతో అధ్యాపకులపై వత్తిడే కారణంగా మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల,కళాశాలలో సిబ్బంది కొరత మరో కారణంగా అభిప్రాయపడుతున్నారు.

### మండలంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి

మండలంలోని గట్టుగూడెం పాఠశాలలో 26 మంది పిల్లలకు ఒక్క టీచరే ఉన్నారు. రంగారావు బంజర్ పాఠశాలలో ఇద్దరు పిల్లలకు ఒక మాస్టర్ ఉన్నారు. బయ్యనగూడెంలో ఐదుగురు, కొత్త అగ్రహారంలో ఇద్దరూ, వావిళ్లపాడులో పాఠశాలలో 8 మంది విద్యార్థులే ఉన్నారు. ఈ పాఠశాలలో ఒక్కొక్క ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. కొన్ని గ్రామాలలో బడి సమీపంలో బెల్ట్ షాపులు నిర్వహించడం విమర్శలకు దారితీస్తున్నాయి. గ్రామాలలోని పెద్దలను, తల్లిదండ్రులను మెప్పించి, ఒప్పించి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించే విధంగా అవగాహన కల్పించడంలో విద్యాశాఖ విఫలం చెందిందన్న భావన గ్రామాల ప్రజల్లో కనిపిస్తుంది.

### ఆదర్శంగా నిలిచిన అధ్యాపకురాలు

మండల పాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న అధ్యాపకురాలు తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచింది. మండల గాడు గ్రామం తల్లిదండ్రులు మార్పు చెంది ఉపాధ్యాయురాలని ఆదర్శంగా తీసుకొని సుమారు 15 మంది పిల్లలను స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు ముందుకు వచ్చారు. ఉపాధ్యాయురాలి బాటలోనే మిగతా అధ్యాపక సిబ్బంది తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేరిస్తే గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం వస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలలపై ప్రజల్లో, తల్లిదండ్రుల్లో చులకన భావాన్ని చెరిపేసే నూతన వరవడికలను ప్రణాళికలను అమలు చేయాలి. ప్రభుత్వ పాఠశాల విద్యా బోధనపై నమ్మకం పెంపొందించాలి. మంచి విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తూ విద్యతోపాటు, క్రమశిక్షణ, క్రీడా నైపుణ్యాలను నేర్పించి ఉత్తమ భారత పౌరులుగా తీర్చిదిద్ది దేశంలోని అన్ని రంగాలకు అందించాల్సిన బాధ్యతగా అధ్యాపకులు వ్యవహరించాలని అందుకు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని మేధావి వర్గం అభిప్రాయపడుతుంది.

# మనోవేదనకు గురై ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** - మండలంలోని అన్నారుపాడు గ్రామానికి చెందిన భానోతు భద్రం (28) అనే వ్యక్తి తీవ్ర మనోవేదనకు గురై శుక్రవారం వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ కోటేశ్వరరావు వివరాలను వెల్లడించారు. అన్నారు పాడు గ్రామానికి చెందిన బానోతు భద్రం అనే వ్యక్తికి పది సంవత్సరాల క్రితం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన ప్రియాంక తో వివాహం జరిగిందని, వీరికి 3 సంవత్సరాల బాబు విక్రిత్ జన్మించాడని తెలిపారు .ఆరు నెలల క్రితం ప్రియాంక అనారోగ్యంతో మరణించిందని,ఆమె మరణానంతరం భద్రం ఒంటరితనాన్ని భరించలేక,తన కుమారుడు బాగోగులు చూసుకునేందుకు బేతాళపాడు గ్రామానికి చెందిన పద్మ అనే మహిళను రెండో వివాహం చేసుకున్నాడని పేర్కొన్నారు.తన కుమారుడు విక్రిత్ ను మొదటి భార్య తరపు కుటుంబ సభ్యులు,రెండవ భార్య సరిగ్గా చూసుకోవడం లేదని,కుమారుడి భవిష్యత్తు గురించి ఆలోచించి తీవ్ర మనోవేదనకు గురై మనస్తాపం చెంది శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో రాచ బండ కోయగూడెం గ్రామ శివారున గల వ్యవసాయ భూమిలోని చెట్టుకు తాడుతో ఉరివేసుకొని మరణించాడని తెలిపారు.భద్రం తీవ్ర మనస్తాపం చెంది ఉరివేసుకొని మరణించినాడని,అతని మరణం పై తనకు ఎలాంటి అనుమానం లేదని మృతుడి తండ్రి బానోతు బద్య ఫిర్యాదు మేరకు జూలూరుపాడు ఏఎస్ఐ కోటేశ్వరరావు కేసు నమోదు చేసారు.

# ఆరోగ్య మిత్రల అవస్థలు అన్ని ఇన్ని గావు..!

### వారి పిల్లల ఫీజులకు పైసలు లేవు

### వేతనాల కోసం ఎదురుచూపులు

### చాలి చాలని జీతాలు.. భద్రత లేని బతుకులు..




**కొత్తగూడెం అర్బీ, సూర్య(మేజర్‌న్యూస్)–** ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా పని చేస్తున్న ఆరోగ్యమిత్రల జీవితాలు పూర్తిగా అగమ్య గోచరంగా తయారయ్యాయి. ముఖ్యంగా భద్రాద్రి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య మిత్రలకు గడచిన మూడు నెలలు నుండి వేతనాలు రాక తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారు.చాలి చాలని జీతాలు వాటికి తోడుగా భద్రత లేని దుర్భరమైన బతుకులు బ్రతకవలసిన పరిస్థితులు ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నెలకొన్నాయి అనడంలో అతిశయోక్తి లేదు.ఆరోగ్యశ్రీ పథకం 2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది.నూతనంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 900 మంది ఆరోగ్య మిత్రలను నియమించింది. ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వీరికి నెలకు రూ.18 వేల వేతనాన్ని ఇస్తున్నారు. తమ వేతనాలు పెంచాలని, ఉద్యోగభద్రత కల్పించాలని చాలాకాలం నుంచి ఆరోగ్యమిత్రలు కోరుతున్నారు. గతంలో వేతనాలు పెంచుతామని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ యాజమాన్యం హామీ ఇచ్చినా అప్పటి బీఆర్ఎస్ సర్కారు నుంచి సానుకూలమైన స్పందన రాలేదు. దాంతో చాలీచాలని వేతనాలతోనే ఆరోగ్యమిత్రలు పని చేస్తున్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోయినా కరోనా సమయంలో ప్రాణాలను ఫణంగా పెట్టి విధులు నిర్వహించారు. గత బీఆర్ఎస్ సర్కారు దిగిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తమ సమస్యలు తీరుతాయని వారంతా ఆశలు పెట్టుకున్నారు. గడచిన సంవత్సరం వీరి సమస్యలపై యూనియన్లు నూతనంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. డిప్యూటీ సీఎం, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ సీఈవోకు కూడా వినతిపత్రాలు ఇచ్చారు. పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా తమ గోడు ఎవరూ పట్టించుకోవడంలేదంటూ వారు వాపోతున్నారు. ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో సకాలంలో వేతనాలు రాక తమపిల్లలను స్కూల్ కు కూడా పంపించలేని దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నామని వారు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులను ఎన్ని సార్లు పిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని, ఏజెన్సీ నిర్వహిస్తున్న వారు సంబంధిత ఉద్యోగులకు చెల్లించవలసిన పిఎఫ్, ఈఎస్ఐ సకాలంలో జమ కాని కారణంగా వేతనాలను నిలిపివేయడం జరిగిందంటూ అధికారులు అంటున్నారని, పిఎఫ్ ఈఎస్ఐ పెండింగ్‌లో ఉంటే ఎందుకు ఆ సమస్యను ఇప్పటి వరకు పరిష్కారం చూపలేదని ఆ బాధ్యత ఎవరిదని వారు ప్రశ్నిస్తున్నారు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ వద్ద ఏజెన్సీ సెక్యూరిటీ డిపాజిట్ ఉన్న క్రమంలో ఆ సెక్యూరిటీ డిపాజిట్ ఆధారంగా చేసుకొని ఎందుకు సమస్య పరిష్కారం దిశగా అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదంటూ వారు నిలదీస్తున్నారు.వేతనాలను ఏజన్సీ ద్వారా కాకుండా నేరుగా ట్రస్టు ద్వారా చెల్లించాలని, ఔట్ సోర్సింగ్ సిబ్బందిగా కాకుండా కనీసం కాంట్రాక్ట్ ఎంప్లాయ్స్ గానైనా ప్రకటించాలని, మొదటినుంచి పీహెచ్సీలలో పని చేస్తున్న వారిని ఇతర ఆసుపత్రులకు మార్చకుండా సంబంధిత పీహెచ్సీల్లోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆరోగ్య మిత్ర ల విషయంలో ప్రభుత్వం చూపిస్తున్న వైఖరి అదేవిధంగా వేతనాల విషయంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్న ప్రభుత్వాన్ని ఎండగట్టే రోజు దగ్గర్లోనే ఉందంటూ జిల్లాలోని ఆరోగ్య మిత్ర సభ్యులు ముక్తాకంఠంగా వెల్లడిస్తున్నారు.

# గోదావరి వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### భద్రాచలం ఆర్డీఓ కే, దామోదర్ రావు....

### అన్ని శాఖల అధికారుల తో వరదల పై సమీక్షా సమావేశం..






**భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్) –** గోదావరి వరదలకు గురిగానున్నముంపు ప్రాంతాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం ఆర్డిఓ కే, దామోదర్ రావుఅధికారులకు ఆదేశించారు.శుక్రవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో గోదారి వరదలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఆర్డిఓ కే, దామోదర్‌రావు మాట్లాడారు.. ముంపు ప్రాంతాల ఏజెన్సీ మండలాలలోని గ్రామాలకు చేపట్టవలసిన మౌలిక సదుపాయాల గురించి అన్ని శాఖల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రతి ఏడాది వరదలు తాకిడి అధికంగా ఉంటుందని అధికారులు ఇప్పటి నుంచేముందు జాగ్రత్త ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల గ్రామాలనుగుర్తించి పునరావాస కేంద్రాలకు ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ప్రధానంగా ఏడు ముంపు మండలాల గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.గత ఏడాది ఎక్కడెక్కడ పునరావాస క్రేంద్రాలను ఏర్పాటు చేశారో ఆ అనుభవంతో ఇప్పుడు కూడా గుర్తించాలన్నారు.ముంపు ప్రాంత ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారుల అప్రమత్తమవ్వాలన్నారు. అంతేకాకుండా గోదావరి పరివాహక ప్రాంతంలో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ ఉండాలని, వరదల సమయంలో ఉద్యోగులు ఎవరు అనుమతి లేకుండా ముందస్తు సెలవులు తీసుకోవద్దని తెలిపారు. అధికారులు సమన్వయంతో సమష్టిగా పనిచేసి వరదలను విజయవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధం ఉండాలని ఆయన కోరారు.ముంపు ప్రాంతాల కుటుంబాలకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం, పశువుల నష్టం, జరగకుండా బాధ్యతగా వ్యవహరించాలని ఆయన తెలిపారు.పునరావాస కేంద్రాలలో మంచినీరు సరిపడా ఆహారము మందులు అందుబాటులో ఉండాలన్నారు. వరదలు ఎక్కువైనప్పుడు రోడ్లమీద గ్రామాలకి వెళ్లే మార్గాలలో కెనాల్సు పొంగిపొర్లుతాయని, ప్రజలు వెళ్లకుండా పంచాయతీ సెక్రటరీలు పోలీస్ శాఖ వారు కాపలా ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, మత్స్య శాఖ వారు బోట్లు గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పునరావాస కేంద్రాలలో కరెంటు సరఫరా 24 గంటలు ఉండాలని,అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్య శాఖ సిబ్బంది గిరిజనులకు సేవ చేయాలన్నారు. గోదావరి వరదలు వస్తున్నప్పుడు రైతులు కరెంటు మోటార్లు ద్వారా పొలాలకు నీళ్లు సరఫరా చేయడానికి అమరుస్తారని వారికి కరెంటు మోటార్లు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదావరి వరదలలో విధులు నిర్వహించే అధికారులు పూర్తిస్థాయి ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్, ఎస్‌డిసి రవీంద్రనాథ్, జిల్లా, డివిజనల్ అధికారులు, తాసిల్దార్‌లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా స్టోన్ క్వారీ అక్రమ తవ్వకాలు



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలో కొందరు వ్యక్తులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి క్వారీ తవ్వకాలు చేపడుతూ ఆర్థిక అక్రమార్జనకు పాల్పడు తున్నారు. అక్రమంగా అడ్డదారుల్లో అనుమతులు పొంది విలువైన సహజ సంపదను దోచుకుని ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్టోన్ క్వారీ తవ్వకాలు చేపట్టి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ కోట్ల రూపాయలు గడిస్తున్నారు. గతంలో స్టోన్ క్వారీ నిర్వాహకులకు నిబంధనలకు విరుద్ధంగా భారీ స్థాయిలో క్వారీ తవ్వకాలు చేపట్టారని ప్రభుత్వం విధించిన జరిమానాలను చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారు.ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలని మండల పర్యావరణ వెత్తలు,మండల ప్రజలు కోరుతున్నారు.నిర్వాహకులు అనుమతిని ఒకచోట పొంది స్టోన్ క్వారీ తవ్వకాలు మరొకచోట జరిపుతున్నారు.క్వారీ నిర్వాహకులు జూలూరుపాడు మండల పరిధిలోని గుండెపుడి రెవెన్యూ పరిధిలోని వీరభద్రపురం గ్రామ సమీపంలో సర్వే నెంబర్ 117 లో స్టోన్ క్వారీ తవ్వకాలు జరిపేందుకు మైనింగ్ శాఖ వద్ద నుంచి అనుమతులు పొందారు. సర్వే నెంబరు 117 లో అనుమతులకు మించి అక్రమ మైనింగ్ చేశారని వారు యజమానికి మైనింగ్ శాఖ రూ 21 కోట్ల 61లక్షల భారీ జరిమానా విధించింది. అనుమతి పొందిన క్వారీ సమీపంలో అక్రమంగా స్టోన్ క్వారీ తవ్వి మెటల్ ను రవాణా చేశారు.ఈ వ్యవహారంపై నేటి వరకు అధికారులు దృష్టి సారించకుండా చర్యలు తీసుకోకపోవడంతో మైనింగ్ శాఖ అధికారుల తీవ్ర నిర్లక్ష్యం స్పష్టమవుతుంది.2002లో యజమాని క్వారీ నిర్వహణకు మైనింగ్ శాఖ నుంచి అనుమతులు తీసుకుని దీర్ఘకాలికంగా మైనింగ్ నిర్వహించాడు ఈ క్వారీలో నిబంధనలకు విరుద్ధంగా భారీ స్థాయిలో స్టోన్ క్వారీ తవ్వకాలు జరిగాయని,మైనింగ్ శాఖ అధికారులు కోట్ల రూపాయలను పెనాల్టీ రూపంలో విధించినా..ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీని చెల్లించక పోయిన... మరో వ్యక్తికి అదే సర్వే నెంబర్ 117లో క్వారీ నిర్వహణకు అనుమతులు ఇచ్చారు. గత కొన్ని రోజుల క్రితం మైనింగ్ రెవిన్యూ శాఖ సర్వేయర్లు ఆధ్వర్యంలో జాయింట్ సర్వే నిర్వహించారు. జాయింట్ సర్వేలో( డీజీఎంఎస్ )డిజిటల్ మైనింగ్ సర్వే సరిహద్దులు నిర్ధారణ కాకపోవడంతో సర్వే పూర్తి స్థాయిలో చేయలేదు.గతంలో క్వారీ అనుమతులు పొందిన వ్యక్తి 2019 సంవత్సరం వరకు స్టోన్ క్వారీ నుంచి మెటల్ తవ్వకాలు జరిపారు.తవ్వకాల నుండి వెలికి తీసిన స్టోను క్రషర్ మిల్లుకు రవాణా చేస్తున్నారు.మైనింగ్ శాఖ అధికారుల నుంచి అనుమతి పొందిన స్థలానికి కొద్ది దూరంలో సీతారామ ప్రాజెక్టు కాలువ ప్రక్కన ఉన్న ప్రదేశంలో సుమారు 5 సంవత్సరాల క్రితం తవ్వకాలు జరిగాయి.ఆ ప్రదేశం మైనింగ్ శాఖ అధికారుల అనుమతులు పొందిన ప్రదేశంలోనే క్వారీ నిర్వహించారా లేక వేరే ప్రాంతంలో తవ్వకాలు జరిగాయా అనేది అధికారులు నిర్ధారించాల్సి ఉంది.క్వారీ అక్రమమైతే ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడే అవకాశం ఉంది. భూగర్, గనుల శాఖ అధికారులు స్టోన్ క్వారీ ప్రాంతంలో అనుమతి ఇచ్చిన ప్రదేశంలోనే క్వారీ నిర్వహణ జరుగుతుందా...? లేదా అనుమతి లేని ఇతర ప్రాంతాల్లో అక్రమ మైనింగ్ జరుగుతుందా అనేది పర్యవేక్షణ లేకుండా పోయింది.

### ఉదాసీనంగా వ్యవహరిస్తున్న అధికారులు

సహజ ప్రకృతి సంపదను,వనరులను పరిరక్షించాల్సిన అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడం అక్రమార్కులకు అడ్డు,అదుపు లేకుండా పోయింది. మండలంలో కొందరు వ్యక్తులు విలువైన రాతి సంపదను ఇష్టారాజ్యంగా కొల్లగొడుతున్నా..సంబంధిత శాఖ అధికారుల చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరును ప్రకృతి పర్యావరణవేత్తలు ఎండగడుతున్నారు. అధికారుల ఉదాసినత క్వారీ నిర్వాహకు వరంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా స్టోన్ క్వారీ తవ్వకాలు జరిగాయని నిర్ధారించిన అధికారులు జరిమానా విధించి చేతులు దులుపుకున్నారు. జరిమానాగా విధించిన రాయల్టీ సొమ్మును రాబట్టేందుకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో పెనాల్టీ విధించిన క్వారీ ప్రదేశంలోనే మరో వ్యక్తికి అనుమతులు ఇవ్వడంపై మండల ప్రజల నుంచి పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు అక్రమ స్టోన్ క్వారీ తవ్వకాలపై దృష్టి సారించి నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నేత లకావత్ గిరిబాబు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన చంగల చిన్న వెంకయ్య దశ దిన కార్యక్రమాన్ని ఆయన కుటుంబ సభ్యులు శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజక వర్గ నాయకులు లాకావత్ గిరిబాబు హాజరై వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వెంకయ్య కుటుంబ సభ్యులను గిరిబాబు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్ళూరి రామారావు, ఇల్లంగి తిరుపతి, పురస్తపురపు రామకృష్ణ,మార్కాపూరి నరసింహారావు, ఎంఆర్పిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు చంగల గురునాధం తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్ ను పరామర్శించిన టియుసిఐ ప్రతినిధి బృందం



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) – ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ ను తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధి బృంద పాల్వంచలోని జెన్కో హౌసింగ్ కాలనీలో పరామర్శించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వేముల గురునాథం, యూనియన్ రాష్ట్ర నాయకురాలు భూలక్ష్మి మాట్లాడుతూ కమిషనర్ దళిత, పేద కార్మికుల కోసం జీవించాలని ఆకాంక్షించారు. తాను ఇల్లందు వచ్చినప్పటినుండి కార్మికుల బాగోగులు జీతం రెండు మూడు తారీకులలోని ఇచ్చేవారని ఇలాంటి కమీషనర్ ప్రమాదానికి గురికావడం బాధనిపించిందని ఆవేదన చెందారు. త్వరగా కోలుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు గోనెల రమేష్, కుమార్ రామచంద్రయ్య, ఎల్లాబాయి, భాగ్యమ్మ, బండారు లక్ష్మి, పాల్గొన్నారు.

# శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన 6వ సెమిస్టర్ డిగ్రీ పరీక్ష ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యంత మెరుగైన ప్రతిభను కనబరచి ప్రభంజనం సృష్టించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన 6వ సెమిస్టర్ విద్యార్థుల్లో ప్రథమ స్థానంలో జెట్టిబోయిన స్నేహలత 9.01 బి.యస్.సి. (యమ్ పి.సియస్), ద్వితీయ స్థానంలో చిటికెన సాగరిక 8.59 (బి.కామ్), తృతీయ స్థానంలో భవనం అరవింద్ రెడ్డి 8.46 బి.యస్.సి. (బి.జడ్.సి) ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఒగిరాల సోనీ సరయు 8.59 (యంపిసియస్), డి. అఖిల 8.13 (బి.జడ్‌సియస్), ఎమ్. మౌనిక 8.03 (బి జడ్ సియస్), పి కావ్య 7.92 (బిజడ్‌సిఎస్), గాలిబోయిన ప్రియాంక 8.50 (బి.కామ్), గుడిపల్లి హేమలత 8.44 (బి.కామ్), బారి అనూష 8.39 (బి.కామ్), కర్దం మౌనిక 8.23 (బి.కామ్), మాధవరపు పవన్ సాయి కృష్ణ 8.09 (బి.కామ్), సోడి. సన్నీ 7.91 (బి.కామ్) తదితర విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టరులు కందుల రవికుమార్, సిద్దార్థ శ్రీనివాసరావు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలాజీ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ డి.నరేష్ కుమార్, అకడమిక్ ఇంచార్జ్ బి.రఘు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# పారిశుధ్య కార్మికులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

**కార్పొరేషన్ కమిషనర్ కోడూరు సుజాత**

**సఫాయి మిత్ర కార్మికులకు హెల్త్ క్యాంప్**





కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య (మేజర్ న్యూస్) – పారిశుధ్య కార్మికులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ కోడూరు సుజాత అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో 100 రోజుల కార్యాచరణలో భాగంగా (మెప్మా) పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మహిళా సభ్యులకు, అలాగే పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ కార్మికులు ఆరోగ్యాంగా ఉన్నప్పుడే విధులు సక్రమంగా నిర్వహించగలరని, పట్టణ అభివృద్ధిలో పారిశుధ్య కార్మికులది కీలక పాత్ర అని తెలిపారు. అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఎవరికైనా ఏమైనా ఇబ్బందిగా ఉంటే పెద్దఆసుపత్రి కి పంపించి మెరుగైన వైద్యం చేయిస్తామని భరోసా ఇచ్చారు. డాక్టర్ల సూచనమేరకు మందులు వాడాలని తెలిపారు. ఈ హెల్త్ క్యాంప్ లో వైద్యులు రాకేష్, దుర్గ, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు అహ్మద్ అశోక్ చౌహన్, వీరభద్రచారి, మెప్మా డిఎంసీ రాకేష్ సీవోలు వెంకటేశ్వర్లు, శాంత కుమారి మౌలానా ఆర్పీలు రాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అభివృద్ధి పనుల మహోత్సవం





**రూ.1.30 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభించిన కూనంనేని**

**రూ.1.87 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

**ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం**

**మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నాం**

**ఎమ్మెల్యే కూనంనేని**

సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలో అభివృద్ధి పనుల మహోత్సవం హోట్టహాసంగా జరిగింది. స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శుక్రవారం ఎనిమిది పంచాయతీల పరిధిలో పూర్తయిన 18 అభివృద్ధి పనులను ప్రారంభించారు, మరో 14 అభివృద్ధి పనులకు ఒక్కరోజే శంకుస్థాపన చేశారు. సర్వారం, కోయగూడెం, బేతంపూడి, జామ్లా తండా, పాత అంజనాపురం, కొత్త అంజనాపురం, నర్సింహా సాగర్, సింగభూపాలెం పంచాయతీల పరిధిలో పరిధిలో రూ.1.30 కోట్లతో పూర్తయిన రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులను ప్రారంభించారు. మరో రూ.1.87కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ సభల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో వాటి పరిష్కారంకోసం కృషి చేస్తున్నామని, ఇప్పటికే 70 శాతం మేర గ్రామీణ ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు పూర్తిచేశామని తెలిపారు. ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక అవసరాలైన త్రాగునీరు, విద్యుత్, వైద్య సౌకర్యం వంటి వాటికి ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. మండలంలో త్రాగునీటి సమస్య పరిష్కారంకోసం మూడు ప్రాంతాల్లో రూ.1.38కోట్లతో నిర్మించనున్న సంపు, పంపు హౌస్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశామని, మరో రూ.30 లక్షలతో పైపు లైన్ల నిర్మాణం, పునర్నిర్మాణం చేపడుతున్నామన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రతి పంచాయతీకి పక్కా భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, వైద్యశాలలను బలోపేతం చేసేందుకు అత్యధిక నిధులు కేటాయిస్తున్న చెప్పారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మితమవుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, పిఏసిఎస్ చైర్మన్ మండే మనుమంతరావు, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడివో భారతి, అధికారులు శివయ్య, కిషన్, నర్మద, సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూక్యా దస్రు, కొమారి హేమంతరావు, కొమారి కృష్ణ, జక్కుల రాములు, నాయకులు పొదిలి శ్రీనివాస్, తాళ్లూరి పాపారావు, వేల్ల మల్లేష్, వీర్ల దుర్గాప్రసాద్, మూడు గణేష్, భూక్యా శ్రీను, మేకల వెంకటేష్, ఎర్రం రాజు, సురేష్, రఫీ, అనిల్, నాగేంద్రబాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మండలంలో ఎమ్మెల్యే కోరం విస్తృత పర్యటన

**ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాల పరామర్శ**





ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లందు మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. ఇల్లందుమండలం, మర్రి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్లాపురం గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన తండ్రి కొడుకులు నరసయ్య, ప్రవీణ్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం పరామర్శించారు. జరిగిన సంఘటన పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ వారికి ధైర్యం చెప్పారు. అనంతరం వారికి రూ 10వేలు ఆర్థిక సహాయం అందించి ఎల్లవేళలా కుటుంబానికి అండ దండలుగా ఉంటానని చెప్పారు.ఎమ్మెల్యే వెంట ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు ఉన్నారు. అనంతరం తుంటబాల తండా గ్రామ పంచాయితీ కి చెందిన అజ్మీర అర్చన ఆకస్మికంగా మరణించడంతో వారి పార్థివ దేహానికి నివాళి ఘటించి రూ.5వేలు ఆర్థిక సహాయం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా రేపల్లేవాడ గ్రామ పంచాయితీ కి చెందిన వాకుండోత్ సోని కొద్ది రోజుల క్రితం మరణించగా దశ దిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాము,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఈసం లక్ష్మణ్, నాయకులు వాంకుడోత్ శారద, శివ, రాంబాబు తదితరులు ఉన్నారు.

# డిడిఆర్ఎఫ్, ఫైర్ ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ కానిస్టేబుల్‌ల బృందానికి శిక్షణ





**పర్యవేక్షించిన ఓ.ఎస్. డి. డి.ఎస్.పి.**

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలో కాకతీయ కాలంనాటి తుమ్మలచెరువులో ,గోదావరి పరివాహక ప్రాంతాల్లో వరదలు వచ్చినప్పుడు, వరద ప్రాంతాలలో ప్రజలను రక్షించి, వారిని సురక్షితంగా అక్కడి నుంచి తరలించటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆపరేషన్ ఓఎస్డి నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుమ్మల చెరువులో డిస్టిక్ డిజాస్టర్ రెస్పాన్సిబుల్ ఫోర్స్ మరియు ఫైర్ సంయుక్త ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గోదావరి పరివాహక ప్రాంతాల్లో మరియు వర్షాకాలంలో వరదలు వచ్చినప్పుడు ప్రజలను ఎలా రక్షించాలో, ఎలా కాపాడాలని రెస్క్యూటీమ్ సిబ్బంది ఓఎస్డి కి వివరించారు ప్రత్యేకంగా 30 మంది స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ తో ఒక టీం గా ఏర్పడతారని వారికి ఈ తుమ్మలచెరువులో మూడు రోజులపాటు డిడిఆర్ఎఫ్ సిబ్బందితో శిక్షణ ఇవ్వనున్నట్లుగా ఓ ఎస్డి నరేందర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గోదావరి పరివాహక ప్రాంతాలు అయినటువంటి అశ్వరావుపేట, భద్రాచలం, మణుగూరు, చర్ల, దుమ్ముగూడెం బూర్గంపాడు ,పరిధిలో ఆయా పోలీస్ స్టేషన్లో, ప్రత్యేక బోట్లు, ప్రతి స్టేషన్లో పదిమంది సిబ్బంది అందుబాటులో ఉంటారు. వరద ప్రాంతాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన వారిని కాపాడి సురక్ష ప్రాంతాలకు తరలించడమే దీని ఉద్దేశమని వారు తెలిపారు. అనంతరం నూతనంగా శిక్షణ పొందుతున్న కానిస్టేబుల్ కు ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పి వంగా రవీందర్ రెడ్డి అశ్వాపురం సిఐ కూడా అశోక్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి క్రాంతి కుమార్, డిడిఆర్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ ఆర్ఎస్ఐ సుమంత్, ఆపరేషన్స్ ఆర్ ఐ బొల్లం రవి,ఆర్ఎస్ ఐ లు రామకృష్ణ, ఓం ప్రకాష్, జగన్, ఏకాంబరం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# నవజాత శిశు సంరక్షణ సేవలు

**– వివరించిన ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





నూతనంగా బాధ్యతలు స్వీకరించిన 108,102 సేవలలో నియోటనల్ అంబులెన్స్ సేవలు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చాయి. ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం సందర్శించారు. పెనుబల్లి సీ హెచ్ సీ వైద్యశా లను సందర్శించి 108, 102 నూతనంగా ఆవిష్కరించబడిన నియోనేటల్ అంబులెన్స్ సేవలు అందులో ఉన్న పరికరాలు , మానిటర్, వెంటిలేటర్, సిరింజ్ పంపు, ఇంకుబేటర్ గురించి హాస్పటల్ సిబ్బందికి వివరించారు. ప్రసవానంతరం నవజాత శిశువుల్లో వచ్చే వివిధ అనారోగ్య సమస్యలను నివారించుటకు నవజాత శిశు సంరక్షణ కేంద్రం అంబులెన్స్ ని (108) ,(8341800799) ఉపయోగి ంచుకోవా లని ఈ సందర్భంగా అన్ని ప్రాథమిక కేంద్రాలలో, సిహెచ్ సీ ల్లో అవగాహన సదస్సులను ఏర్పా టుచేసారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మానేజర్ దుర్గా ప్రసాద్, నియోనాటల్ సిబ్బంది శ్రీని వాస్, సీతారాం,రమేష్, సైదా సూపరిండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ స్రవంతి, హెడ్ నర్సు సుధారాణి, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.25 వేలు విరాళం

**-ప్రజా వేదిక డైలీ పేపర్ సీఈఓ గంజికుంట్ల వెంకన్నను**

**-శాలువా కప్పి సన్మానించిన సబ్ ఇన్స్పెక్టర్.పి.సంతోష్**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో భద్రత పరిరక్షణలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రముఖ దినపత్రిక ప్రజావేదిక సీఈఓ గంజిక ుంట్ల వెంకన్న రూ.25,000 విరాళాన్ని అందించారు.తానే స్వయంగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఈ మొత్తాన్ని ఎస్ఐ.పి. సంతోష్‌కు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై.పి. సంతోష్ మాట్లాడుతూ... గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాలు కీలకంగా మారాయి.ఇవి నేరాల నివారణకు తోడ్పడతాయి. ఒక సీసీ కెమెరా వంద మంది కానిస్టేబుళ్ల పని చేస్తోంది.ఇది ఏడాది పొడవునా, 24 గంటలూ నిఘా చేస్తూ ప్రజల రక్షణలో భాగస్వామ్యమవుతోంది అని తెలిపారు. అంతేకాకుండా వెంకన్న లాంటి వారు ముందుకు రావడం అనందకరం.ప్రతి ఒక్కరూ తమ గ్రామ భద్రత కోసం ఈ విధంగా చొరవ చూపాలని కోరుతున్నాను అని ఎస్ఐ పి.సంతోష్ పిలుపునిచ్చారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం ఇచ్చిన గంజికుంట్ల వెంకన్నను ఎస్సై శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.గ్రామ భద్రతపై ఆయన చూపిన చొరవ ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎస్కే ఖాసీం, చెన్నారం పీఏసీఎస్ చైర్మన్ చింతనిప్పు సైదులు,మాజీ సర్పంచ్ ఎస్కే మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు కూడా గంజికుంట్ల వెంకన్నను అభినందించారు.

# సింగరేణి గ్రోమోర్‌లో రైతులకు అన్ని రకాల సేవలు..

**-సింగరేణి గ్రామంలో గ్రోమోర్ దుకాణంలో ఎరువులు పురుగు మందులు ప్రారంభం..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూన్ 27)మండల వ్యవసాయ రైతులకు గ్రోమోర్ సెంటర్‌లో అన్ని రకాల సేవలు అందుబాటులో ఉంచినట్లు ఆసంస్థ తెలంగాణ జోనల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం కారేపల్లి మన గ్రోమోర్ స్టోర్‌ను రైతులతో ప్రారంభింపచేశారు. ఈసందర్భంగా మనగ్రోమోర్ మేనేజర్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పరికరాలు మన గ్రోమోర్‌లో లభిస్తాయన్నారు.కోనుగోలు చేసిన ప్రతి వస్తువుకు భీమా సౌకర్యం ఉంటుందన్నారు.రైతులు పంటలకు మందులను పిచికారి చేసేందుస్త డ్రోన్ పరికరాలను అందుబాటులో ఉంచామన్నారు.ఎకరాకు రూ.400 చెల్లించి డ్రోన్‌తో పురుగుమందులను పిచికారి చేసుకోవచ్చన్నారు.గ్రోమోర్‌లో కొనుగోలు చేసిన వస్తువులను 30 కిలోమీటర్ల పరిధిలో ఉచితంగా డెలివరి చేస్తామన్నారు. రైతులు భూసార పరీక్షలు చేసుకునేందరు అవకాశం సైతం కల్పించామన్నారు. మన గ్రోమోర్ స్టార్‌ను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు కన్వీనర్ హన్మకొండ రమేష్, సోసైటీ మాజీ డ్కెరక్టర్ అడపా పుల్లారావు, గ్రోమోర్ ఏరియా రీజనల్ మేనేజర్ సంతోష్ కుమార్, స్టోర్ మేనేజర్ మహేష్, ఆర్ఎసి జనార్ధన్, రైతులు,స్థానిక వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ(ఎం) సానుభూతిపరురాలు మోకళ్ళ లక్ష్మి మృతి

**-నివాళ్లు ఆర్పించిన నాయకులు**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూన్ 27) సీపీఐ(ఎం) సాను భూతి పరురాలు కారేపల్లి మండలం, బాజుమల్లాయి గూడెంకు చెందిన మోకాళ్ళ లక్ష్మి(62) శుక్రవారం మృతి చెం దారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మి ఆరోగ్యం విషమించి మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పి ంచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కడవరకు ఎర్రజెండాను వీడక పార్టీ పోరాటాలలో పాలుపం చుకుందన్నారు. ఆమె మృతి కుటుంబానికి, పార్టీకి తీరని లోటన్నారు. నివాళ్లు ఆర్పించిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు మన్నెం బ్రహ్మయ్య, మద్దెలనాగయ్య, అజ్మీర శోభన్‌బాబు, వల్లబోయిన కొండలరావు, పోతురాజు చందర్‌రావు, మెరుగు రాములు, ఎస్‌కె.చిన్నసైదులు, మోకాళ్ళ రాములు, కోటేశ్వరరావు,లక్ష్మన్‌రావు, రామారావు, శేరు లలితమ్మ, ఎర్రబోడు మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఆత్మహత్యాయత్నం

**వైరా సూర్య మేజర్ న్యూస్::**



వైరా మున్సిపాలిటీ గండగల పాడు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరి కాలేదని కొన కల్ల ఉషారాణి (35) అనే మహిళ ఎక్స్పైరీ అయిపో యిన టాబ్లెట్లు మింగి ఆత్మహత్యా యత్నని కీ పాల్పడింది వైరా మున్సి పాలిటీలోని గండగలపాడు గ్రామంలో కొనకల్ల ఉషారాణి అనే మహిళ కుటుంబంతో గత 20 ఏళ్లుగా అద్దె ఇంట్లో నివసిస్తుంది ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని చెప్పడంతో ఇంటి స్థలాన్ని కొనుక్కుంది ఇందిరమ్మ గ్రామ కమిటీలో ఇల్లు లేని వారికి లీస్ట్ సేకరించారు అప్పుడు తమ పేరు నమోదు చేసి ఇండ్లు మంజూరు చేసే సమయంలో గ్రామంలోని అధికార పార్టీ నాయకుడు తమకు ఇల్లు మంజూరు చేయకుండా అడ్డుకున్నాడని ఆరోపించింది తమకు ఇల్లు ఇప్పించాలని అధికార పార్టీ నేత ను అడిగితే నీకు ఇల్లు ఇచ్చేది లేదు నీకు దిక్కున చెప్పుకో అని అనడంతో మహిళ మనస్థాపానికి గురై కాలం చెల్లిన ట్యాబ్లెట్లను మింగి ఆత్మహత్యాయ త్నానికి పాల్పడింది విషయం తెలుసుకున్న స్థానికులు అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అధికార పార్టీ నాయకులు ఇండ్లు ఉన్నవారికి ఇంద్రమ్మ ఇల్లు కేటాయించారని డబ్బులు ఇచ్చిన వారికే ఇల్లు మంజూరు చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# రోడ్డెక్కిన తెలంగాణ ఉద్యమకారులు

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**



శుక్రవారం నాడు తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తామన్న 250గజాల స్థలం ,10 లక్షలు ఇంటి నిర్మాణం కి ఆర్థిక సహాయం,ఉద్యమకారులకు పెన్షన్,హెల్త్ కార్డ్ లు తదితర హామీలను వెంటనే నెరవేర్చాలని ,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావొస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చడంలేదని నిరసిస్తూ వందలాది మంది తెలంగాణ ఉద్యమకారులతో ఖమ్మం లో ని స్థానిక మయూరి సెంటర్ నందు రాస్తారోకో నిర్వహించడం జరిగింది.సోనియా గాంధీ ఇచ్చిన 6 వ గ్యారెంటీ ని వెంటనే అమలు చేయాలని లేకపోతే వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్తామని ఈ సందర్భంగా ఉద్యమకారులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్.కే. వి. కృష్ణారావు,జిల్లా అధ్యక్షుడు పసుపులేటి నాసరయ్య , అర్వపల్లి విద్యాసాగర్,పగడాల నరేందర్ ,లింగనబోయిన సతీష్,జడల వెంకటేశ్వర్లు,నెల్లూరి అచ్యుతరావు, బచ్చల పద్మా చారి,పాలకుర్తి ఎల్ హెచ్ పి ఎస్ చౌహాన్, సీపీఐ పార్టీ నాయకులు సింగ్ నరసింహారావు,మేకల శ్రీనివాస్ దేవిరెడ్డి విజయ్,గాదె లక్ష్మీనారాయణ, ఎస్కే సైదా,సిహెచ్ సీతామహాలక్ష్మి,ఫోరం జిల్లా మహిళ అధ్యక్షురాలు రెడ్డబోయిన వరలక్ష్మి,తీగల సతీష్,పునుకుల కోటేశ్, బత్తిని మధు గౌడ్,బురాన్, అసిఫ్ అహ్మద్,కోడిరెక్క ఉమాశంకర్,నెమలికొండ వంశీ,చావ రమేష్,వాసీం ఖాన్,ఈదుల రాజేష్,బెల్లంకొండ చైతన్య,బాణోత్ రమేష్,దరిపల్లి వీరబాబు, బాలకృష్ణ,కొమ్ము కృష్ణ,కొరివి ధనలక్ష్మి, గ్లోరి,పోతురాజు రమ దేవి,మరియకుమారి,%ంఎ%.నాగుల్ మీరా,రెడ్డి,అశోక్ సింగ్,గాజుల రవి,చల్లపల్లి అజయ్,అలవాల నాగేశ్వరరావు, మహంకాళి ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# వనంను పరామర్శించిన టియుడబ్ల్యూజే కమిటీ సభ్యులు

**ఖమ్మం, ఖమ్మం టౌన్ సూర్య న్యూస్.**

: టి యు డబ్ల్యు జే (ఐ జే యు) ఖమ్మం జిల్లా అధ్యక్షులు,మన తెలంగాణ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో చీఫ్ వనం వెంకటేశ్వర్లుని ఖమ్మం నగరంలో ఆయన నివాస గృహంలో శుక్రవారం టి యు డబ్ల్యూ జే ఐ జే యు రాష్ట్ర , జిల్లా నాయకులు పరామర్శించారు. ఈనెల 22న వనం వెంకటేశ్వర్లు మాతృమూర్తి కి.శే వనం లక్ష్మమ్మ నల్గొండలో మరణించిన విషయం తెలిసిందే. ఈవిషయం తెలిసి శుక్రవారం బురాన్ పురం లోని ఆయన నివాస గృహంలో లక్ష్మమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రాంనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి ,సీనియర్ జర్నలిస్టు ,ఆంధ్రజ్యోతి బ్యూరో ఇన్చార్జ్ నల్లజాల వెంకటరావు, స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి కనకం సైదులు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు



మామిడాల భూపాల్ రావు, ఐజేయు నగర కమిటీ అధ్యక్షులు మైసా పాపారావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు మైనోద్దీన్, జిల్లా నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ, మహేందర్, జనార్ధనా చారి, నేటి దినపత్రిక సూర్య బ్యూరో పసుపులేటి సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, మేడి రమేష్, బుర్రి శ్రీనివాస్, వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆలస్యం పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## కొనకల్ల ఉషారాణిని పరామర్శించిన:-నున్నా నాగేశ్వరరావు

**వైరా సూర్య మేజర్ న్యూస్ః-**



ఇందిరమ్మ గ్రామ కమిటీలు తమ ఇష్టానుసారం ఇందిరమ్మ ఇళ్లు ఇస్తూ అర్హురాలైన తనకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించలేదని శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామానికి చెందిన మహిళ కొనకల్ల ఉషారాణిని(35) సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పరామర్శించారు. ఎక్స్పైరీ అయిపోయిన టాబ్లెట్లు మింగి ఆత్మహత్యాయత్నం చేసిన కొనకల్ల ఉషారాణికి వైరా ప్రాదమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాదమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం 108లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలియగానే సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధిత మహిళను పరామర్శించారు. పోరాడి సాధించుకుందామని, అధైర్య పడవద్దని ఆత్మస్థైర్యం కల్పించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. వీరితోపాటు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు మచ్చా మణి తదితరులు పరామర్శించారు.

# అంబరాన్నంటిన సంబరాలు

**-కామ్రేడ్ మాజీ ఎంపీటీసీ కలంగి మోహన్ రావు**

**-ఖమ్మం రూరల్ మండలం సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపరుస్తున్నారు.**

**-ఘనంగా సన్మానాలు. బాణసంచా కాల్చి మితాయిలు పంచి పెట్టిన సిపిఐ పార్టీ కార్యకర్తలు**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్ సిపిఐ పార్టీ కార్యవర్గంలో చెందిన సీనియర్ సిపిఐ పార్టీ నాయకులు కామ్రేడ్ మాజీ ఎంపీటీసీ కళింగి మోహన్ రావు ను అధిష్టానం నియమించడం పట్ల ఖమ్మం రూరల్ సిపిఐ పార్టీ కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు ఏదులపురంలోని లోని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు, పలు కుల సంఘాలు ఘనంగా సన్మానించి మితాయిలు పంచి పెట్టారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీలన్నీ ఒకటే ఢిల్లీలో ఎర్రకోటపై ఎర్రజెండాలో ఎగరవేద్దామని అన్నారు. అనంతరం సిపిఐ పార్టీ కార్యకర్తలు పార్టీ కార్యాలయం ముందు మరియు స్థానిక క్రాస్ రోడ్ నందు బాంబులు పేల్చారు అనంతరం నాయకులు మాట్లాడుతూ సిపిఐ పార్టీలో కళింగ మోహన్ రావు విద్యార్థినాయకుడి నుండి ప్రస్తుత సహాయ కార్యదర్శిగా వరకు 35 సంవత్సరాల పాటు ఎన్నో పదవులు నిర్వహించి సిపిఐ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని గత బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు



అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో ఉద్యమాలు నిర్వహించి ఖమ్మం , పాలేరు రూరల్ నియోజకవర్గంలో సిపిఐ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి పార్టీ అభ్యున్నతి కోసం కృషిచేసి సిపిఐ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సిపిఐ ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా , సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణ కుమార్ , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, అజ్మీరా రామ్మూర్తి, జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్ , ఉన్నం రంగారావు ,ఎడ్లపల్లి శంకరయ్య ,చెరుకుపల్లి భాస్కర్ ,బానోతు రామకోటి, పగిళ్ల వీరభద్రం, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సింగ్ నరసింహారావు, గాదె లక్ష్మీనారాయణ, సీతామాలక్ష్మి, మండల సమితి సభ్యులు పసంగుల చంద్రరావు ,ఏలూరి భాస్కర్ ,మామిడి శంకర్ రెడ్డి , బట్టా బాబు, మేళ్లచెరువు వీరబాబు, వెన్నం భాస్కర్, యువజన సంఘం సభ్యులు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, ఉసికాల రవికుమార్, గణపరపు ఉపేందర్ పాల్గొన్నారు.

## ముచ్చటగా మూడోసారి సిపిఐ మండల కార్యదర్శిగా సుధాకర్

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**




ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీకి కలిపి గూడూరు పాడుకు చెందిన పుచ్చకాయల సుధాకర్ ముచ్చటగా మూడోసారి కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే సహాయ కార్యదర్శిలుగా ఉన్న రంగారావు( మద్దులపల్లి), చెరుకుపల్లి భాస్కర్( ఏదులాపురం), కలింగి మోహన్ రావు( కామంచికల్), బానోతు రామ్మూర్తి ( కస్నా తండా) ఎన్నికయ్యారు. గురువారం నిర్వహించిన సిపిఐ 14వ మండల మహాసభలో ఈ మేరకు నాయకత్వం నిర్ణయం తీసుకుంది. తొలుత ఖమ్మం రూరల్ మండలం, ఏదులా పురం మున్సిపాలిటీకి బాడీని ఎన్నుకున్నారు. కాగా వారి ప్రతిపాదన మేరకు మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శులు నియామకమయ్యారు. నూతనంగా ఏర్పాటైన బాడీ మూడు సంవత్సరాలు కొనసాగనుంది.

## ఉచిత మెగా వైద్య శిబిరం...

**– ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 29 తారీఖున మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయుచున్నట్లు ఐ ఎం ఏ అధ్యక్షులు, సత్యవతి కంటి ఆసుపత్రి అధినేత డాక్టర్ కట్టా శివాజీ శుక్రవారం తెలియజేశారు. ఆరోజు డాక్టర్స్ డే సందర్భంగా సామాన్యులకు ఉచిత వైద్యం అందించే ధోరణిలో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయుచున్నాము అని,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్, ఇతర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉచితంగా పరీక్షల నిర్వహించి, మందులు అందజేస్తామని అన్నారు. ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00గంటల వరకు జనరల్ మెడిసిన్,జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్,పీడియాట్రిక్స్, హస్తమాలజీ,డెర్మటాలజీ, డెంటిస్ట్,ఈ.ఎన్.టి వంటి ప్రముఖ వైద్యులు పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. కావున నియోజకవర్గంలోని ప్రజలందరూ,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## జూలై 12 లోపు నైపుణ్య శిక్షణ కోసం ఎంబీసి నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి.....

**– జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జ్యోతి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



జూలై 12 లోపు నైపుణ్య శిక్షణ కోసం ఆసక్తి , అర్హత గల ఎంబీసి నిరుద్యోగ యువతి, యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎంబీసీ నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమం (4) రోజుల పాటు హైదరాబాద్ లో అందించడం జరుగుతుందని, శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజన సదుపాయం, ట్రావెలింగ్ అలవెన్సు, వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులకు 21 నుంచి 30 సంవత్సరాల వరకు వయస్సు ఉండాలని, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధిం చాలని, ఎంబిసి 36 కులాల వారికి మాత్రమే ఈ శిక్షణా కార్యక్రమం ఇవ్వనున్నట్లు, వీరి వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల వరకు ఉండాలని అన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను జూలై 12 లోపు tgobmms .cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు ఫారానికి ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రం, విద్యార్హత సర్టిఫికెట్లను జత చేసి ఖమ్మం కలెక్టరేట్ లో ఉన్న బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జూలై 14 లోపు సమర్పించాలని, నిరుద్యోగ ఎంబీసీ యువతీ, యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వైద్యాధికారికి హెల్త్‌వర్కర్ల సమ్మెనోటీస్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూన్27) కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కార్మిక చట్టాలను పునరుద్ధ్ ంచాలని డిమాండ్ చేస్తూ జూల్కె 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గంటున్నట్లు ఆశా వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం కారేపల్లి మండల వైద్యాదికారి డాక్టర్ బీ.స ్రేష్‌కు సమ్మెనోటీస్ అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తీసుకరావటంతో కార్మికులకు ఉద్యోగ భద్రత కరువుతు ందని, పని గంటలు పెరిగి వెట్టి ముందుకు వస్తుందన్నారు. స్కీమ్ వర్క ర్లు అయిన ఆశాలకు స్థిరమైన కనీస వేతనం నిర్ణయించకుండా మోసం చేస్తుందన్నారు.దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయటం ద్వారా కార్మిక శక్తి చాటుదామన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ వర్కర్ యూని యన్ జిల్లా నాయకులు ఎల్లెబోయిన రాధ, మండల అధ్యక్షకార్యదర్శులు వాంకుడోత్ కమల, జంగ కళ్యాణి, నాయకురాళ్లు సీహెచ్.పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కేటాయించాలి.....

-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
-స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ
-ప్రతి ట్రాక్టర్ లోడ్ ఇసుకకు 200 రూపాయలు చెల్లించాలి
-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాపై సమీక్షించిన అదనపు కలెక్టర్





ఖమ్మం (సూర్య బ్యూరో): పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కేటాయించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా మండలాల వారీగా ఎక్కడి నుంచి ఇసుక తీసుకోవాలో ప్రభుత్వం నిర్ణయించి ఇసుక రీచ్ లను కేటాయించిందని అన్నారు. మండలాల్లో ఎక్కడైనా ఇసుక తరలించే పాయింట్ అందుబాటులో ఉంటే ఆ వివరాలను తహసిల్దార్ అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు హౌజింగ్ శాఖ ఏఇ నుంచి ఏ సమయంలో ఎన్ని ట్రాక్టర్ల ఇసుక అవసరం ఉంటుందో వివరాలతో లేఖ అందించాలని అన్నారు. ఏఇ అందించిన లేఖ ఆధారంగా తహసిల్దార్ కూపన్ జారీ చేస్తారని, కూపన్ తో 3 రోజులలో సంబంధిత మండలానికి కేటాయించిన ఇసుక రీచ్ నుంచి ఇసుక తెచ్చుకోవాల్సి ఉంటుందని, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంటాయని, స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ లు నిర్వహిస్తున్నామని, ప్రతి ట్రాక్టర్ లోడ్ ఇసుకకు 200 రూపాయలు తహసిల్దార్ కార్యాలయం వద్ద చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. 200 రూపాయలలో సగం వంద రూపాయలు మహిళా సంఘాలకు, 50 రూపాయలు స్థానిక గ్రామ పంచాయతీలకు, 50 రూపాయలు గ్రామీణ అభివృద్ధి శాఖకు వెళ్తాయని అన్నారు. ఉదయం 6.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక రీచ్ ల నుండి ఇసుక తరలించాల్సి ఉంటుందని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక కేటాయింపుపై అధికారులకు ఉన్న పలు సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు.

**విపత్తు నిర్వహణకు అవసరమైన సామాగ్రి ఏర్పాటుకు చర్యలు:** విపత్తు నిర్వహణ కోసం అవసరమైన పరికరాలు అందుబాటులో పెట్టేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ అన్నారు. టార్చ్ లైట్, లైఫ్ జాకెట్, స్పీకర్ మైక్ సెట్స్, బోట్లు, జిప్ కవర్, గజ ఈతగాళ్ళకు ఎంత వరకు అందుబాటులో ఉన్నాయో పరిశీలించాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి మండల స్థాయిలో విపత్తు నిర్వహణ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఆపద మిత్ర, గజ ఈతగాళ్ళతో రెగ్యులర్ గా టచ్ లో ఉండాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 24 సభ్యులతో కూడిన ఎన్.డి.ఆర్.ఎఫ్, 24 సభ్యులతో కూడిన ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను స్టేషన్ చేసి పెట్టామని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా మైనింగ్ అధికారి సాయినాథ్, ఆర్డీవోలు నరసింహా రావు, ఎల్. రాజేందర్,డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, హౌజింగ్ ఏఇ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపద మిత్ర, వాలంటీర్స్ అవగాహన సదస్సు

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్





స్థానిక 46 డివిజన్ జూబ్లీ క్లబ్ నందు ఆపదమిత్ర మరియు వాలంటీర్స్ తో ఈరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన మున్నేరు వరద కారణంగా ఎప్పుడు లేని విధంగా ఎన్నో కుటుంబాలు తీవ్ర అవస్థలు పడ్డాయని ఈసారి అటువంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలు చేపడుతుందని అందులో భాగంగా ఈరోజు మన డివిజన్ పరిధిలో ఈ వర్షాకాలం వానలు అధికంగా కురిసి ఒకవేళ మళ్లీ మున్నేరు వరద ఉప్పొంగి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడితే తీసుకోవాల్సిన చర్యల గురించి ఆపద మిత్రులు మరియు డివిజన్ లోని వాలంటీర్స్ తో ఈరోజు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ప్రభుత్వం సూచనల ప్రకారం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సహాయకరంగా ఉండాలని వాలంటీర్లకు సూచించారు. ఆపద మిత్రులు వరదల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో శిక్షణ తీసుకొని సిద్ధంగా ఉన్నారని వివరించారు . ఈ కార్యక్రమంలో ఎన్ డి ఆర్ బృందం. సభ్యులు పాల్గొని ప్రజలు ఒకవేళ వరదలు వచ్చినచో ప్రాణ రక్షణకు అదే విధంగా ఆస్తి రక్షణకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలో ఏ విధమైన జాగ్రత్తలు పాటించాలో సవివరంగా వివరిస్తూ చూపించారు. అదేవిధంగా అధికారులకు వర్షాకాలం దృశ్యా మురుగునీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న కాలువలని శుభ్రపరచాలని, విద్యుత్ తీగలకు తాకుతూ ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని కార్పోరేటర్ గారు సూచించారు. ప్రజారోగ్యం దృశ్యా ఫాగింగ్ మరియు బ్లీచింగ్ అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరదల ప్రత్యేక అధికారి టిపియస్ తేజస్విని, టిపిబిఓ ప్రవీణ్, వార్డ్ ఆఫీసర్ ఉపేందర్, జవాన్ శ్రీనివాస్ , ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దళారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి

-దళిత బహుజన నాయకులు కొమ్ము ప్రసాద్.

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...



తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధకం రైతులకు ఎంతో మేలు చేస్తుందనే ఉద్దేశ్యంతో ఈ భూ భారతీ పథకాన్ని అమల ులోకి తీసుకువచ్చింది. ౖ ైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని రైతుల కోసం ఈ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి రైతులకు పెద్దపేట వేస్తూ ముం దుకు వెళుతున్నా క్రమంలో భూభారతి అనే పథకం తీసుకువచ్చింది. పట్టాదారు పుస్తకాలు భూమి ఎక్కనీ వారు ఆన్లైన్ అప్లై చేసుకోవాలని ఒక ప్రక్క చెపుతుంటే కొంతమంది దళారులు మేము పట్టాదార పుస్తకాలు ఇప్పిస్తాము అన్ని రైతులకు మాయమాటలు చెప్పు డబ్బులు వసూల్కు పలుపాడుతున్నరు. నాయకులు కొమ్ము ప్రసాద్ శు క్రవారం కూసుమంచి తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కు వినతీ పత్రం అందజేశారు.తహసీల్దార్ వివరణ: ఇలాంటి కార్యకలాపాలు చేసే దళారుల వ్యవస్థ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అంతేకా కుండా నేరుగా రెవిన్యూ అధికారులు గ్రామ గ్రామానికి వెళ్లి భూ భారతీ చట్టం గురించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని, రైతుల దగ్గరికే వెళ్లి పట్టాల ఏవిధంగా చేసుకోవాలని హెల్పింగ్ డిస్క్ కూడా ఏర్పాటు చేశారని తెలిపారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

-ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఇందిరమ్మ గ్రామ కమిటీలు
-సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్

వైరా సూర్యమేజర్ న్యూస్:-



అర్హులైన పేదలు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, ఇందిరమ్మ గ్రామ కమిటీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తమకు నచ్చిన వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నారని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ అన్నారు. ఇందిరమ్మ పేరుతో గ్రామ, వార్డు కమిటీల వాళ్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, గండగలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు అర్హులైన పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద గ్రామస్తుల ఆందోళన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సొంత ఇల్లు లేక కిరాయికి ఉంటున్న వారికి కూడా ఇళ్లు ఇవ్వలేదని, ఇందిరమ్మ కమిటీల పేరుతో వాళ్లు తమకు ఇష్టం వచ్చిన వాళ్ల పేర్లు పెట్టి లిస్టు ఇచ్చారని, ఇచ్చిన లిస్టు ఆధారంగా స్పెషల్ ఆఫీసర్లు ఎంక్వయిరీ చేసినారు. కానీ గ్రామంలో ఇల్లు లేని పేదలు ఎంతమంది ఉన్నారని, వాస్తవంగా అర్హులు ఎవరు అనేది అధికారులు సర్వే చేయాల్సి ఉంటుంది. కాని అలా చేయకుండా ఇందిరమ్మ కమిటీ వాళ్లు ఇచ్చిన పేర్లు వారికే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత ఆరు నెలల నుండి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని అరిగిపోయిన రికార్డులు లాగా పాలకవర్గాలు చెబుతూ వర్షాకాలం ఖరీఫ్ సీజన్లో ఉన్న గుడిసెలు పీకేసినారని, గ్రామీణ ప్రాంతంలో కిరాయికి ఇల్లు లేక, ఆషాడ మాసం పేరుతో ఇల్లు కట్టుకునే పరిస్థితి లేని సమయంలో ఇల్లు మంజూరు చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, అర్హులైన పేదలు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, వైరా డివిజన్ కమిటీ సభ్యులు మచ్చ మణి, పట్టణ నాయకులు గుమ్మా నరసింహారావు, కామినేని రవి, పల్లెబోయిన కృష్ణ, పల్లెబోయిన వెంకటేశ్వరరావు, చింతయ్య, రామారావు, వాసిరెడ్డి విద్యాసాగర్ రావు, కిన్నెర మోతి, గొడ్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

# హత్య కేసు కొట్టేసిన జిల్లా కోర్టు

-నిందితుని తరపు న్యాయవాదిగా పూన మానన

ఖమ్మం (సూర్య బ్యూరో):ఖమ్మం నగరంలో 2023లో సంచలనంగా మారిన హత్యకేసులో ఖమ్మం ఫ్యామిలీ కోర్టు తన తీర్పు వెలువరించింది.ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మొక్క కోటయ్య పై నేరం రుజువు కానందున కోర్టు అతనిని నిర్దోషిగా తీర్పు చెప్పింది. వివరాల్లోకి వెళితే ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడుకు చెందిన రేణుకకు, నేలకొండపల్లి మండలం మొక్క కోటయ్యతో వివాహం జరిగింది. వీరిరువురూ ఖమ్మం నగరం మామిళ్లగూడెంలో నివాసం ఉంటున్నారు. రేణుకకు తల్లి గారి నుంచి పసుపు కుంకుమల కింద కొంత ఆస్తి సంక్రమించింది. ఈ ఆస్తికి సంబంధించి కొంత వివాదం ఉందని, దాని కారణంగానే తన అక్కను మొక్క కోటయ్య ఉరివేసి చంపాడని ఆరోపిస్తూ రేణుక తమ్ముడు సిలివేరు అబ్బులయ్య టూ టౌన్లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణ సందర్భంగా కోర్టు పలువురు సాక్షులను విచారించింది. ప్రాసిక్యూషన్ కేసును రుజువు చేయకపోవడంతో, నిందితుడు నిర్దోషి అని ఫ్యామిలీ కోర్టు న్యాయాధికారి తీర్పు చెప్పారు. నిందితుని తరపు న్యాయవాదిగా పూన మానన వ్యవహరించారు. చిన్న వయసులో హత్య కేసును వాదించి తన ప్రతిభ కనబరిచినందుకు పలువురు సీనియర్ న్యాయవాదులు పూన మాననను అభినందించారు.

# నలుగురు చూసి నవ్విపోతే...!!"నాకేంటీ"...!?

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)–



సంసారాన్ని ఒక సాగరంతో పోల్చుతారు... ఎందుకంటే సాగరంలో ఎదురీదటం ఎంత కష్టమో సంసారసాగరంలో బరువు, బాధ్యతలను మోస్తూ ముందుకు సాగడం కూడా అంతే కష్టం. బాధ్యతలు మరిచి పగలు, రాత్రి అనే తేడా లేకుండా కొందరు రోడ్ల మీద, బార్ షాపులు, వైన్స్ షాపుల దగ్గర తప్పతాగి సర్కస్ ఫీట్లు చేస్తున్నారు. లేపాక్షి హోటల్ లైన్లోని రైతు బజార్ కి వెళ్లే దారిలో ఉన్న నిషా బార్-రెస్టారెంట్ ఎదురుగా శుక్రవారం మిట్ట మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఒక యువకుడు తప్పతాగి నడిరోడ్డుపై కనీసం సోయి కూడా లేకుండా గాఢ నిద్రలోకి జారుకున్నాడు. మిట్ట మధ్యాహ్నం ఎర్రటి ఎండ కాస్తుంటే ఒంటి మీద బట్టలు సరిగా లేకున్నా, కాళ్లకు చెప్పులు లేకున్నా అలాగే రోడ్డుపైనే తాగిన మత్తులో ఇంటికి కూడా వెళ్లలేని పరిస్థితిలో పడుకుండిపోయాడు. నలుగురు చూస్తారని... నవ్విపోతారనే... కనీస జ్ఞానం లేకుండా బార్ షాపుల్లో తప్పతాగడం, ఇంటికి వెళ్లే సోయి లేక అక్కడే కూలబడటం. ఇటీవల కాలంలో కొత్తగూడెం పట్టణంలో తరచూ కనిపిస్తూనే ఉన్నాయి. ఇంత జరుగుతున్న సదరు బార్ షాప్ యాజమాన్యం ఆ వ్యక్తి గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. కేవలం తాము మద్యం అమ్మేందుకే ఉన్నామని, తప్ప తాగి ఎవరు ఎటు పోతే మాకేంటి...? అన్నట్లు వ్యవహరించిన తీరుపై కూడా పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సాక్షాత్తు బార్ షాపు ఎదురుగానే ఒక వ్యక్తి సోయి లేకుండా పడి ఉంటే కనీసం మానవతా దృక్పథంతో అతని గురించిన సమాచారాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు చెప్పేందుకు కూడా వారికి మనసు రాలేదంటే పరిస్థితులు ఎంత దౌర్భాగ్యంగా ఉన్నాయో ఈ ఒక్క ఘటన చూస్తే ఇట్టే అర్థమవుతుంది.

# డిగ్రీ గురుకులంలో స్పాట్ అడ్మిషన్...

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –



మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర డిగ్రీ గురుకుల కళాశాలలో ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందని ప్రిన్సిపాల్ షేక్ బురాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులంలో బీఎస్సీ( ఎంపీసీఎస్, ఎంపీసీ, బిజెడ్సి) బీకాం( కంప్యూటర్ అప్లికేషన్స్), బిఎ గ్రూపుల్లో ఖాళీలు ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 30 తేదీలోపు గురుకులంలో జరిగే స్పాట్ కౌన్సిలింగ్లో పాల్గొనాలని తెలిపారు. కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఉచిత వసతులు, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, ఆధునాతన లేబరేటరీలు, కంప్యూటర్ ల్యాబ్, ఫిజికల్ ఎడ్యుకేషన్, పీజీ కోచింగ్ తో పాటు ఎంప్లాయబులిటీ స్కిల్స్ అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నేర్పించబడునని తెలిపారు.ఏవైనా సమాచారం కొరకు 9059490623, 8500006021 ,9392540836, 9951734877,9553131588 ను సంప్రదించాలని కోరారు.

# విద్యార్థి దశ నుండే సరైన లక్ష్యాన్ని ఎంచుకోవాలి

**– జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**–ఐటిఐ కళాశాలలో గిరిజన యువతకు వెల్డింగ్ మెషిన్స్, టూల్ కిట్స్ ను అందజేత**

కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)–



ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే సరైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని క్రమశిక్షణతో మెలిగితే జీవితంలో విజయం సాధిస్తారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. స్పెషల్ సెంట్రల్ అసిస్టెంట్ స్కీం ద్వారా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఐటిఐ కళాశాలలో పలు వృత్తులలో నైపుణ్యం సాధించిన యువకులకు వెల్డింగ్ మెషిన్స్, టూల్ కిట్స్ ను ఆయన అందించారు. 10 యూనిట్లు అందజేయగా, ఒక్కో యూనిట్ ధర రూ 55 వేలవి పంపిణీ చేశారు. ఐటిఐ కాలేజీ, రుద్రంపూర్ లో వెల్డింగ్ వర్క్ షాప్ లో స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ స్కీమ్ (ఎస్సీఏ) ద్వారా గత నెలలో కాట్స్, చైర్స్, టేబుల్స్ (ఫర్నిచర్) ను వెల్డింగ్ వృత్తిలో నైపుణ్యం పొందిన గిరిజన యువతతో తయారు చేయించడం జరిగిందని కళాశాల యాజమాన్యం, అధికారులు ఎస్పీకి వివరించారు. ఆ ఫర్నిచర్ ను బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కు, వెల్డింగ్ మిషన్స్, టూల్ కిట్స్ ను వెల్డింగ్ ట్రైనీస్ కు పంపిణీ చేశారు. అనంతరం ఐటిఐ కళాశాలలో మెకానికల్, ఎలక్ట్రికల్, ఫిట్టర్ తదితర విభాగాలను ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా, మంచి స్నేహితులను ఏర్పరుచుకుని తాము నిర్దేశించుకున్న గమ్యం వైపు అడుగులు వేయాలని సూచించారు. వృత్తి నైపుణ్యంతో జీవితంలో విజయం సాధించి ఎంతో మందికి ఆదర్శంగా నిలవాలన్నారు. జిల్లాలోని ఆదివాసీ, గిరిజన యువత అభివృద్ధి కోసం పోలీస్ శాఖ కూడా అన్ని రకాలుగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిరా, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, ఐటిఐ కాలేజీ ప్రిన్సిపాల్, డిఆర్డిఎ ఏపీఎం వెంకయ్య, ఐటిఐ కాలేజీ సిబ్బంది, వెల్డింగ్ ట్రైనీస్ పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్.

అన్నపురెడ్డిపల్లి/ చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–



చంద్రుగొండ పోలీస్ స్టేషన్ను శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్ ఆకస్మికంగా సంద ర్శించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చేలా బాధ్యతగా మెలగాలని సిబ్బందికి సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కారానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ శివరామకృష్ణ, సిబ్బంది, ఉన్నారు.

# అర్హులైనవారికి ఇందిర ఇళ్ళు మంజూరు చేయాలి

వైరా సూర్య మేజర్ న్యూస్:–



వైరా మున్సిపాలిటీలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మున్సిపల్ కార్యాల యం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చింత నిప్పు చలపతిరావు, సుంకర సుధాకర్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు వైరా మున్సిపాలిటీలో దశాబ్ద కాలంగా నిరుపేదలకు ఇండ్లు లేక ఇబ్బందులు గురవు తున్నారని ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరీలో పేదలకు అర్హత కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చింతనపు చలపతి, సుంకర సుధాకర్ , మచ్చ మణి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: పోలీస్ కమిషనర్

ఖమ్మం (సూర్య బ్యూరో):

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులకు ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వివిధ శాఖల సంబంధిత అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తప్పిపోయిన పిల్లలను గుర్తించి, వారిని రక్షించి, పునరావాసం కల్పించి, సమస్యను పరిష్కరించడం వంటి లక్ష్యంతో కలిగిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాల్లో ఈ ప్రత్యేక బృందాలు దాడులు నిర్వహించాలని, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బృందాలు పట్టుబడిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అందించి, అనాథలుగా ఉంటే వారిని కేర్హోమ్కు తరలించే ప్రక్రియను దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100 లేదా 1098కు డయల్ చేయాలని, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ కోరారు. ఆపరేషన్ ముస్కాన్ ప్రతి ఏటా జూలై 1 నుంచి 31వ తేదీ వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించడం జరుగుతుందన్నారు. అందుకు అవసరమైన ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేశారని తెలిపారు. పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న పలు పరిశ్రమలు, హెూటల్స్, వ్యాపార సముదాయాలు, గోదాములు, గోదాముులు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని సూచించారు.ఆపరేషన్ ముస్కాన్-10లోభాగంగా గతేడాది 79 మందికి వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించి వారి తల్లిదండ్రులకు



అప్పగించినట్లు తెలిపారు.అదేవిధంగా ఈ ఏడాది అపరేషన్ స్మైల్ – 11 కార్యక్రమం ద్వారా 53 వెట్టి చాకిరీ నుండి రక్షించి 44 మంది బాలలను తల్లిదండ్రులు అప్పగించినట్లు తెలిపారు. మరో 9 మందిని రెస్క్యూ హోమ్ తరలించినట్లు తెలిపారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ లా%d%ఆర్డర్ ప్రసాద్ రావు, సత్యనారాయణ (%ణజూ%), విజయ భస్కర్ రెడ్డి, (డిప్యూటీ కమిషనర్ ,కార్మిక శాఖ) టి. విష్ణు వందన (డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్) డాక్టర్ చందన (నోడల్ ఆఫీసర్ హెల్త్ డిపార్ట్మెంట్)అనిత (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు) ఇన్స్పెక్టర్ స్వామి పాల్గొన్నారు.

# ఇంటి నుంచి గెంటివేసిన వృద్ధురాలికి సంరక్షణ, జీవన భృతి అందించాలి

## –సీనియర్ సిటిజన్స్ ఆర్డీవో ట్రిబ్యునల్ కోర్టు తీర్పు

**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 27 :**

మండల పరిధి చెన్నూరు గ్రామపంచాయతీ పరిది లో గల రావికంపాడు గ్రామానికి చెందిన 85 సంవత్సరాల వృద్ధురాలు అయిన ఒంటరి మహిళకు (తల్లికి) ఆస్తి వివాద విషయంలో కుమారులు ఇంటికి తాళం వేసి గెంటివేసిన విషయం పాఠకులకు విదితమే ఇంటికి తాళం వేసిన కుమారులు ఆర్డీవో మందలించిన మారని తీరు బాధితురాలైన నాగమ్మ ఇచ్చిన ఫిర్యాదు పై కల్లూరు డివిజనల్ అధికారి వెనువెంటనే స్పందించారు ఈ మేరకు బాధిత ఒంటరి మహిళకు సంరక్షణ నెల వారి భత్యము అందించాలని సీనియర్ సిటిజన్ సంరక్షణ ట్రిబ్యునల్ ఆర్డిఓ కోర్టు తగిన విధంగా తీర్పునిచ్చింది వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని చెన్నూరు గ్రామపంచాయతీ శివారు రావికంపాడుకు చెందిన తేనే నాగమ్మ ఒంటరి మహిళగా జీవనం గడుపుతుంది గ్రామంలో తనకు గల ఒక కుంట స్థలంలో చిన్న ఇంటిలో నివాసం ఉంటుంది భర్త 15 ఏళ్ల క్రితం మృతి చెందాడు దీంతో ఆ ఇంట్లో ఆమె జీవిస్తూ ప్రభుత్వం తరఫున అందే ఆసరా పెన్షన్ రూ రెండువేల రూపాయల తో పాటుగా రేషన్ బియ్యం అందగా వాటితో జీవనం గడుపుతుంది గత నెలలో వృద్ధురాలు అయిన తల్లిని సదర్ కుమారులైన తేనే జగన్నాథం వెంకటేశ్వరరావులు తల్లి ఉంటున్న ఇంటి స్థలం పై కన్నేసి తాళం వేసి ఇంటి నుంచి గెంటేశారు ఆ క్రమంలో గత 28న తల్లి నాగమ్మ నిరాశ్రయురాలై వీధిన పడింది దీంతో తనకు న్యాయం చేయాలని కల్లూరు ఆర్డిఓ రాజేంద్ర గౌడ్ ను ఆమె ఆశ్రయించింది బాధితురాలను నాగమ్మ ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించిన ఆర్డిఓ సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ కోర్టు పరిధిలో విచారణ చేపట్టారు వృద్ధురాలు అయినా ఒంటరి మహిళకు గల సంతానంలో ఆరుగురు కుమారులకు



విచారణకు హాజరుకావాలని ముందుగా నోటీసులు అందించారు వృద్ధురాలు సంరక్షణగా ప్రతినెల పదవ తారీకు లోగా ఆమె బ్యాంకు ఖాతాలో ఒక్కొక్కరు రూ 1000 చొప్పున జమ చేయాలని తాళం వేసిన ఇంటిని కూడా అప్పగించాలని తన తీర్పులో కుమారులకు ఆదేశించారు తల్లి నాగమ్మ జీవనం విధానంలో ఎలాంటి వేధింపులు ఇబ్బందులు కలిగించవద్దని తీర్పునిచ్చారు ఈ ఆదేశాలను అమలుపరిచే విషయంలో మండల తహసిల్దార్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి ఈ తీర్పు ఆదేశాలను అమలు చేయాలని ఆదేశించారు తల్లి నాగమ్మ ఎలాంటి వేధింపులు ఇబ్బందులు కలిగించిన వారి పై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తన కోర్టు పరిధిలో తీర్పు ఆర్డీవో ఇచ్చారు మరలా వారు తాళాలు వేసి ఆమెను బయటకు గెంటివేసిన విషయాన్ని తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది హుటా హుటిన అక్కడకు వెళ్లి పోలీసులు ఆర్ ఐ సుజాత ఇంటి తాళాలను పగలగొట్టి ఆమెను ఇంట్లోకి సాగనింపారు మరల ఇటువంటివి పునరావృతం అయినట్లు ఉంటే అట్టి వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సుజాత సురేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జై భీం జై బాపు జై సంవిధాన్ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలి

## –జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన జిల్లా లోని బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులతో, జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ మండల కో ఆర్డినేటర్ లతో ఖమ్మం నగరం లోని డివిజన్ ఇంచార్జ్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, జిల్లా అన్ని మండలాలలో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమమును ప్రతి గ్రామంలో నిర్వహించారని, ఇంకా నిర్వహించని గ్రామాలలో యుద్ధ ప్రాతి పదికపై నిర్వహించాలని ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు మండల కో ఆర్డినేటర్ లు మండల అధ్యక్షులతో కో ఆర్డినేట్ చేసుకొని అన్ని గ్రామాల్లో పూర్తి చేయాలని, మండల అద్యక్షులు గ్రామ కమిటీలు త్వరగా పూర్తి చేయాలని, ఖమ్మం నగర డివిజన్ ఇంచార్జి లు డివిజన్ అధ్యక్షులు ఎన్నిక త్వరిత గతిన నిర్వహించి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టి పి సి సి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ,మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, పి సి సి సభ్యులు వడ్డే నారాయణరావు,బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు, జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ మండల కో ఆర్డినేటర్ లు, డివిజన్ ఇంచార్జి లు తదితర నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నూతన భవనం ప్రారంభోత్సవం

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నూతన పండితాపురం శాఖ ను భద్రాచలం రీజనల్ మేనేజర్ ఎన్ నాగరాజు గారు ప్రారంభించడం జరిగింది. అనంతరం పూజా కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన ఇనాగరేషన్ బోర్డ్ కార్యక్రమాలు జరిగినవి తదనంతరం బిల్డింగ్ ఓనర్ అయిన అంబడిపూడి ఫకీరయ్య గారిని సన్మానించడం జరిగినది అలాగే గ్రామస్తులతో అలాగే ఐకెపి సిబ్బందితో అలాగే బ్యాంకు మిత్రా లతో మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ మీటింగ్ లో రీజనల్ మేనేజర్ నాగరాజు గారు మాట్లాడుతూ అందరూ పొదుపు అలవాటు చేసుకోవాలని అలాగే పంట రుణాలు మహిళా రుణాలు తీసుకున్న వారు క్రమం తప్పకుండా చెల్లించాలని అలాగే మరిన్ని సేవలు నూతనంగా ప్రారంభమైన బ్యాంకులో వస్తాయని తెలిపారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ పి శ్రీనివాసరావు మాట్లాడుతూ డిపాజిట్లతోపాటు , ఇతర బ్యాంకు సేవలు అలాగే వ్యక్తిగత బీమా ప్రమాద బీమా వివరాలు తెలియజేసి ఇటీవల పండితాపురం గ్రామంలో ఆనుమంచినేని నరసింహారావు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన అతని భార్య కృష్ణవేణి కి రెండు లక్షల రూపాయల చెక్కు అందించడం జరిగింది అలాగే మహిళా డ్వాక్రా గ్రూపులకు ఒక కోటి 55 లక్షల రూపాయలు చెక్కును ఏబీఎన్ శ్యామ్ గారికి అలాగే ఐకెపి సిబ్బంది అందరికీ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫీల్ ఆఫీసర్లు నవీన్ ప్రకాష్ అకౌంటెంట్ ప్రణీత్ క్యాషియర్ ఉపేంద్రమ్మ ప్రశాంత్ అటెండర్లు సుధాకర్ రామ నాగయ్య ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృత దేహాలకు అంత్య క్రియలు నిర్వహించిన అన్నం సేవా ఫౌండేషన్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం ప్రభుత్వ వైద్య శాల లో గుర్తుతెలియని ఓ మహిళ మరొక గుర్తు తెలియని మగ వ్యక్తి చికిత్స పొందుతూ గత పది రోజుల క్రితం చనిపోగా మృతదేహాలను వైద్య సిబ్బంది మార్చురీలోభద్రపరిచారు. ఇప్పటివరకు మృతదేహాల కొరకు ఎవరూ రానందున పోలీసులు వైద్యశాల సిబ్బంది ఈ రెండు మృతదేహాలను అనాథ మృతదేహాలుగా భావించి మృతదేహాలను అంత్యక్రియలు చేయు నిమిత్తం పోలీసులు వైద్యశాల సిబ్బంది సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ అన్నం ఫౌండేషన్ నర్సరీ వద్దకు చేరుకొని పోలీసులు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాలను స్వాధీనం చేసుకొని బల్లేపల్లి వైకుంఠ ధామానికి తరలించి అన్నం ఫౌండేషన్ ఆద్వర్యంలో దహన సంస్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

# కారేపల్లి పెద్దచెరువులో అక్రమ తవ్వకాలపై పిర్యాదు

## –ఎమ్మెల్యే జోక్యంతో నిలిచిన అక్రమ తవ్వకాలు.

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి జూన్27) కారేపల్లి పెద్ద చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతుండటంతో గ్రామస్తులు అధికారులతో పాటు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్నాయక్కు పిర్యాదు చేశారు. అధికారుల అనుమతులు లేకుండానే మట్టి మాఫియా మాఫియా ఇష్టానుసారంగా చెరువులో తవ్వకాలు చేపడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులో మట్టి తవ్వకాలు చేపట్టద్దని మత్స్యకార సొసైటీ సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తులు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఫోన్లో వివరించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నీటిపారుదల శాఖతోపాటు రెవెన్యూ అధికారులతో మాట్లాడి అనుమతులు లేకుండా చేపడుతున్న మట్టి త్రవ్వకాలను వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. దీంతో రెవెన్యూ సిబ్బంది అక్కడికి చేరుకొని తవ్వకాలను నిలిపివేశారు.

# కట్ల రంగారావును సన్మా నించిన:- మిషన్ భగీరథ కార్మికులు

**వైరాసూర్యమేజర్ న్యూస్ః–**



కట్ల రంగారావును సన్మానించిన మిషన్ భగీరథ కార్మిక సంఘం ఐఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు తలారి. రాములు. వైరా. మిషన్ భగీరథ తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘం ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు తలారి. రాములు ఐ ఎన్ టి సి వైరా సబ్ డివిజన్ అధ్యక్షులు పర్ష పర్స. రవి నాయకత్వంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కట్ల రంగారావు గారిని కలిసి శాలువాతో సత్కరించి పూల మొక్కను అందించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానించిన వారిలో ఐఎన్టీయూసీ రాష్ట్ర ట్రెజరీ ఖజ. ఫీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుబోతు. బాలకృష్ణ, సహాయ కార్యదర్శి గుండ్ల నరసింహారావు, గుడిమళ్ల జ్ఞాన రత్నం, కోపురి. నాగేశ్వరరావు, జిల్లా ట్రెజరీ చిత్తారి రాజబాబు, తాళ్లూరి నవీన్, అక్రమ్, గోపి, మల్లెబోయిన సైదులు, శ్రీను తదితరులు ఉన్నారు.

# దశదినకర్మలకు ఆర్థిక సహాయం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** గుండాల మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో నైట్ వాచ్మెన్ గా విధులు నిర్వహిస్తూ మండల కేంద్రానికి చెందిన ఊకే లక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. శుక్రవారం ఆ పాఠశాల ఉపాధ్యాయినీలు, బోధ నేతర సిబ్బంది మానవత్వం చాటుకుని దశదిన కర్మలకు రూ 15,300 లను, క్వింటా బియ్యం, 5 కేజీల కందిపప్పు ను, అదేవిధంగా సర్వ శిక్షణ అభియాన్ కుటుంబ సభ్యులు రూ 26,500 లను లక్ష్మీ భర్త లింగయ్యకు, కూతురు జ్యోతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయినీలు, బోధ నేతర సిబ్బంది, సర్వ శిక్షణ అభియాన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి నుండి అరుణాచలంకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు

### డిపో మేనేజర్ యు రాజలక్ష్మి



**అశ్వారావుపేట రూరల్, సూర్య(మేజర్ న్యూస్) -** సత్తుపల్లి డిపో నుండి జూలై 8న అరుణాచలంకు సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం అశ్వారావుపేట బస్టాండులో అరుణాచలగిరి ప్రదక్షిణకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. జూలై 8 సాయంత్రం ఏడు గంటలకు సత్తుపల్లి డిపో నుండి అరుణాచలం కు సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి మార్గమధ్యంలో కానిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనానంతరం జూలై 10 పౌర్ణమి రోజు అరుణాచలం చేరుకుంటుందన్నారు. అరుణాచలంలో గిరి ప్రదక్షణ అనంతరం తిరిగి సత్తుపల్లి బస్సు బయలుదేరుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. పెద్దలకు చార్జి రూ 5వేలు, పిల్లలకు చార్జీ రూ 2510 గా నిర్ణయించినట్లు ఆమె వివరించారు. ఆన్లైన్ రిజర్వేషన్ కొరకు టిజిఎస్ ఆర్టిసి బస్ డాట్ ఇన్ లాగిన్ అయ్యి 99599 సర్వీస్ ద్వారా టికెట్లను పొందవచ్చన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా డిపో మేనేజర్ కోరారు. మరిన్ని వివరాలకు 9866619189, 9542698518 సంప్రదించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, అశ్వారావుపేట కంట్రోలర్ ఆర్.వి.రావు, ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన పలువురు నేతలు



**అశ్వారావుపేట రూరల్, సూర్య(మేజర్ న్యూస్)-** నూతనంగా అశ్వారావుపేట మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు చేపట్టిన నాగరాజును పలువురు నేతలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు, మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎస్కే పాషా, దేవరాజు, బాలగంగాధర్, ముళ్లగిరి కృష్ణ, అంజి బాబు, వాసవి క్లబ్ శీమకుర్తి సుబ్బారావు, క్లబ్ సెక్రటరీ సమయంతుల మోహన్, గంగాధర్, దోపుగుంట్ల శ్రీనివాసరావు, టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి మాజీ వైస్ ఎంపీపీ చిట్టూరి ఫణీంద్ర, జిల్లా అధికార ప్రతినిధి ఉపాధ్యాయుల సూర్యప్రకాష్ రావు, పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, జుజ్జారపు శ్రీరామ్ మూర్తి, తాళం సూరి, తగరం జగన్నాథం, స్నేహిత్ తదితరులు మున్సిపల్ కమిషనర్ నాగరాజును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# చిన్నారులకు ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి




జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లాలో 0-5 సంవత్సరాలలోపు వయ సు గల పిల్లల ఆధార్ నమోదు చేయిం చాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఒసి కార్యాలయం సమావేశ మందిరంలో విద్య, గ్రామీణాభివృద్ధి, బ్యాంకు, పంచాయతీ, తపాలా,మున్సిపల్ మరియు రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా స్థాయి ఆధార్ మాని టరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలోని 5 సంవత్సరాలలోపు గల పిల్లలందరి ఆధార్ నమోదు చేయించాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఆధార్ నమోదు కేంద్రాలు పని చేయాలని, 5 సంవత్సరాలు, 15 సంవ త్సరాలు దాటిన వారు ఆధార్ బయో మెట్రిక్ చేయించుకోవాలని తెలిపారు.ఆధార్ లేని వారిని గుర్తించి నమోదు చేయించాలని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, పౌర సేవలు పొందాలంటే ఆధార్ అప్ డేట్ తప్పని సరి అని అన్నారు. ఉద్యోగాల దరఖాస్తులు, బ్యాంకు ఖాతాలు, ధ్రువపత్రాలు, పొందేందుకు, స్థలాల రిజిస్ట్రేషన్, సిమ్ కార్డులు పొందాలంటే ఆధార్ అప్ డేట్ చేసుకోవాలని సూచించారు. పదేళ్ల క్రితం ఆధార్ పొందిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నవీకరించుకోవాలని సూచించారు. ఆధార్ ఆధారంగా కొనసాగుతున్న సేవలను భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్డు వివరాలు పునరుద్ధరించుకోవాలని పేర్కొన్నారు. అంగన్ వాడీ కేంద్రాలు, హాస్పిటల్, పాఠశాలల్లో ఆధార్ ప్రక్రియ చేపట్టి వంద శాతం పూర్తి చేసేలా చూడాలని, విద్యా సంస్థలతో సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని సూచించారు. అప్ డేట్ ప్రక్రియ సంబంధించిన ఆధార్ సేవా కేంద్రాలకు తగిన సూచనలు చేయాలని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆదేశించారు. వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 1947, ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆధార్ నమోదు కేంద్రాలు, ఆధార్ కార్డులపై అభ్యంతరాలు ఉంటే కలెక్టరేట్ భవనంలోని ఈ- డిస్ట్రిక్ మేనే జర్ సైదేశ్వరరావు ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజి యన్ యుఐడి అసిస్టెంట్ మేనేజర్ మొహ్మద్ సొభన్, కొత్తగూడెం ఆర్టిఓ మధు, డిప్యూటీ జెడ్ పి సీఈవో చంద్రశేఖర్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎల్డిఎం రామ్ రెడ్డి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి,నీలయ్య సెర్ప్ అడిషనల్ డి ఆర్ డిఒ రఘు కుమార్ జిల్లా మీసేవ మేనేజర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన ఆపరేషన్లకి నెలవుగా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి

### విరిగిన దవడకి శస్త్రచికిత్స చేసి అతికించిన వైద్యులు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** సుమారు ఇరవై రోజుల కిందట పాల్వంచ మండలంలోని జగన్నాథపురం గ్రామం నుండి చైతన్య ప్రకాష్ అనే వ్యక్తి తాపి పనులు చేస్తూ మూడవ అంతస్తు నుండి జారీ కింద పడగా దవడ బొక్క చితికి విరిగిపోయింది. తీవ్ర ఇబ్బందులతో పాల్వంచ ఆసుపత్రి కి రాగా డా వంశీ కృష్ణ పరిశీలించి ఆపరేషన్ చేసి విరిగిన దవడ బొక్కను శస్త్రచికిత్స చేసి ప్లేట్స్ పెట్టి అతికించి భవిష్యత్తులో నమలడానికి ఇబ్బంది లేకుండా పూర్తి స్థాయిలో మంచి చికిత్స అందించారు. నేడు దవడకి పెట్టిన అర్చ్ బార్స్ తీసేసి పరీక్షించి ఇంటికి పంపించారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ఇంత మంచి చికిత్స చేసినందుకు చైతన్య పాల్వంచ వైద్యులకు,వైద్య సిబ్బంది కి ధన్యవాదాలు తెలిపాడు. జిల్లాలో ఇటువంటి ఆపరేషన్ ప్రభుత్వ ఆసుపత్రి లో చేయడం అరుదు. సుమారు రూ 1లక్ష విలువైన ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసి రోగిపై భారం పడకుండా ఇతర ప్రాంతాలకు పంపకుండా స్థానికంగానే చికిత్స చేసిన వైద్యుడు డా వంశీ కృష్ణ , ఆసుపత్రి సూపరింటెండెంట్ డా రామ్ ప్రసాద్ , పాల్వంచ ఆసుపత్రి సిబ్బంది ని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు,జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్, డీసి హెచ్ ఎస్ రవి బాబు అభినందించారు.

# ప్లాట్ ఫామ్ మీద బ్రతికే కార్మికుల మీద పంచాయతీ కన్ను




**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)-** పంచాయతీ వ్యవస్థ ప్లాట్ఫారం మీద బ్రతికే కార్మికుల పొట్ట కొట్టాలని చూస్తే సహించేది లేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి పండూరు వీరబాబు హెచ్చరించారు.అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం దమ్మపేట రోడ్డు ఇరువైపులా పొట్టకూటికోసం ప్లాట్ఫారం మీద బ్రతికే కార్మికుల మీద పంచాయతీ కన్ను వేసి తక్షణమే ఖాళీ చేయాలని ప్రతి ఒక్క షాపుకు నోటీసులు పంపించారు. అంటే కార్మికులను వారి కుటుంబాలను రోడ్డు మీద పడేవేయాలని నిర్ణయించుకుందా అని ప్రశ్నిస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా ప్లాట్ఫారం మీద బ్రతికే వారిని వెంటనే ఖాళీ చేయాలని నోటీసులు పరిస్థితి ఏంటి? వారి జీవనోపాధి ఏంటి అని అన్నారు కార్మికుల మీద కాదు మీ ప్రతాపం బడా బాబులు రోడ్డు పక్కల స్థలాలు ఆక్రమించుకున్న దొంగ పట్టాలు పుట్టించి వారి సొంత స్థలాలు లాగా చలామణి అవుతున్న వారి మీద చూపించాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న సంతపాకల స్థలంలో షెడ్యూల్ నిర్మించి ప్లాట్ఫారం మీద బ్రతికే వారికి ఆసరా కల్పించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లల్లో ఎన్నో అవుతవుకలు ఉన్నాయి ఇల్లు లేని వారి కంటే ముందుగా ఇల్లు ఉన్న వారికే రెండు మూడు ఇల్లు ఇవ్వడం వడ్డీ వ్యాపారస్తులకు పార్టీ కొమ్ము కాసే వారికి తప్ప, ఇల్లు లేని వారికి మొండిచేయి చూపించారు ఇది ఒక ఎత్తు అయితే చనిపోయిన వారికి ఇల్లు కేటాయించడం ఇది మరీ విడ్డూరమన్నారు. మంత్రి శీనన్న మీరు చెప్పిన మాటలకు చేసే పనికి ఒక్కటి కూడా పొంతన లేవు గత ఆయాంలో ఇల్లు ఉన్న వారికి సర్వే చేసి అట్టి వారికి ఇల్లు ఇవ్వబొమన్నారు. అన్నా మరి మీ అనుచరులు దమ్మ పేటలో ఇల్లు లేని వారికి న్యాయం చేయకుండా వారికి వారే దోచుకుంటున్నారు. ఇది ఎక్కడ న్యాయమని మండిపడ్డారు. ఇక్కడ డ్రైనేజీల మీద బ్రతికే వారిని ప్రత్యామ్యాయం చూపించాక అప్పుడు తొలగించమని అట్టి విధంగా కాకుండా వారిని వెంటనే తొలగిస్తే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చూస్తూ ఊరుకోదు అని హెచ్చరించారు.

## ఈ నెల 30న చలో పూసుగూడెం కార్యక్రమం విజయవంతం చేయండి

### బిఆర్ఎస్ మండల కార్యదర్శి దొడ్డా రమేష్



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్) –** బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు, నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ములకలపల్లి మండలంలోని పూసుగూడెం సీతారామ ప్రాజెక్టు వద్ద ఈనెల 30న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల కార్యదర్శి దొడ్డా రమేష్ పత్రిక ప్రకటనలో తెలియజేసినారు. నిరసన కార్యక్రమంలో సీతారామ ప్రాజెక్ట్ సాగునీరు భద్రాద్రి జిల్లాకు అందించకుండా ముందుగా పక్క జిల్లాలకు తరలించుకొని పోవుచున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు , అలాగే ఇంచార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ములకలపల్లి మండలం పూసుగూడెం వద్ద హెలికాప్టర్ లో వచ్చి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి హంగు ఆర్భాటాలతో ప్రాజెక్టును ప్రారంభించారు. కానీ ఇప్పటివరకు సీతారామ ప్రాజెక్టు నుండి జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందలేదన్నారు. ఇది చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి నిదర్శనమన్నారు. కావున ఎక్కడైతే ఈ చేతకాని ముఖ్యమంత్రి ప్రాజెక్టును ప్రారంభించినాడో అక్కడే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పిండప్రదానం చేస్తున్నామన్నారు. ఇది చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండవ హెచ్చరిక అన్నారు. కావున సోమవారం జరగబోయే చలో పూసుగూడెం కార్యక్రమానికి మండలంలోని బి ఆర్ యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కార్యదర్శి దొడ్డా రమేష్ కోరారు.

## కాంగ్రెస్ పాలనలో జిల్లా అభివృద్ధి శూన్యం –అజ్మీరా సీతారాం నాయక్




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లాలో అన్ని వనరులు ఉన్నా అభివృద్ధి దిశగా ప్రస్తుత ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని మాజీ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ రాష్ట్ర నాయకులు అజ్మీరా సీతారాం నాయక్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. శుక్రవారం పాల్వంచలోని ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. ఈ జిల్లా పరిశ్రమల పరంగా ఎంతో బలమైనదిగా ఉండేది. కేటిపిఎస్, ఎన్ఎండిసి,ఏపి స్టీల్ వంటి సంస్థలతో ఓ వెలుగు వెలిగిన పాల్వంచ ఇప్పుడు వలసల జిల్లా అయిపోయిందన్నారు. ఈ దుస్థితికి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఎన్ఎండిసి మూతపడటం,కేటిపిఎస్ పాత ప్లాంట్ కూల్చివేత వంటి నిర్ణయాలే ఇందుకు కారణం," అని ఆయన అన్నారు. ప్రస్తుతం పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. "ఈ ఉమ్మడి జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధిలో మాత్రం ఫలితాలు కనిపించడం లేదుని ఆరోపించారు. ముఖ్యంగా గిరిజనుల ప్రాధాన్యత కలిగిన షెడ్యూల్ ఏరియాలలో పాల్వంచ కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు సమయంలో సంప్రదింపులు లేకపోవడం తగదని ఆయన అన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు పర్యాటక అభివృద్ధి, 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ అవసరం, మరియు పాల్వంచ విమానాశ్రయ ప్రతిపాదన వంటి అంశాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. "కేంద్ర ప్రభుత్వం విమానాశ్రయానికి సిద్ధంగా ఉంది, కానీ రాష్ట్రం స్థల సేకరణలో జాప్యం చేస్తోందని విమర్శించారు. ఇంకా, కేంద్ర నిధులతో నిర్మిస్తున్న ఇళ్లను 'ఇందిరమ్మ ఇళ్లుగా' మళ్లీ పేరుమార్చి, కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించడం దారుణమని మండిపడ్డారు. ఈ సమావేశంలో బీజేపీ నేతలు భూక్యా సీతారాం నాయక్, యాడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, బుడగం రవి, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, దోమల రమేష్, రవి రాథోడ్, దున్నపోతుల రాజు, దాసరి రమేష్, భూక్యా వెంకట్, మేకల రామారావు, బానోత్ వెంకటేశ్వర్లు, వీరన్న, గిరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయండి..

### ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన

### కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు...




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు ఎమ్మెల్యేను కోరారు శుక్రవారం మండల పర్యటనలో భాగంగా ఎర్రగుంట విచ్చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను మండల యువజన అధ్యక్షులు, జిల్లా నాయకులు వేముల రమణ మర్యాదపూర్వకంగా కలిసి ఎర్రగుంట పీహెచ్సీలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిహెచ్సిలో ఎంతోమంది పేద ప్రజలు వైద్యాధికారులు ప్రియాంక, తన్మై ఆధ్వర్యంలో ఆరోగ్య సేవలు వినియోగించుకుంటున్నారని, వైద్యశాలలో కనీస వసతులు లేక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోగులు 200 మంది కూర్చోవడానికి వీలుగా హాలు నిర్మించాలని, సెంట్రల్ ఫార్మసీ స్టోర్ రూమ్ పలు గదుల్లో ఇన్వెర్టర్లు, ఏసీలు, ఏర్పాటు చేయాలని, వైద్యశాలలో నర్సుల కొరత ఉందని, కొత్తవారిని నియమించాలని, వైద్యశాల పరిసరాల్లో నూతన బోర్ ను ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొని ఎమ్మెల్యేకు అందజేశామన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

## నేడు ఇల్లందులో సిద్ధార్థ నేచర్ క్యూర్ సెంటర్ ప్రారంభం

ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్) పట్టణంలో ఈనెల 28వ తేదీన సిద్ధార్థ నేచర్ క్యూర్ అండ్ హెల్త్ సెంటర్ ఎమ్మెల్యే కనకయ్య ప్రారంభించనున్నారు. స్థానిక మార్కెట్ యాడ్ రూట్ లో ఏర్పాటుచేసిన సిద్ధార్థ నేచర్ క్యూర్ సెంటర్ ప్రారంభ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, ప్రముఖ దంత వైద్యులు రవికుమార్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా పనిచేసిన రిటైర్డ్ అధికారి, మాస్టర్ కే సీతారాములు. రచయిత డాక్టరేట్ అవార్డు గ్రహీత కొమి రె వెంకన్న లు పాల్గొననున్నారు. ఆహారపు అలవాట్లలో మార్పులు తెస్తూ మానవ జీవితాన్ని ప్రకృతికి దగ్గర చేస్తూ నేచురోపతి ఆక్యుపంక్చర్ వైద్య విధానం ద్వారా స్వల్ప దీర్ఘకాలిక వ్యాధులను చేయనున్నట్లు సిద్ధార్థ ఆరోగ్య సెంటర్.. ఖమ్మం నిర్వాహకులు పీసీవి స్వామి తెలిపారు. ఇల్లందులో ప్రారంభించే సిద్ధార్థ నేచర్ క్యూర్ అండ్ హెల్త్ సెంటర్ ను ఆక్యుపంక్చర్ నేచురల్ ప్రతి తెరపిస్తూ ఎల్ వెంకన్న నిర్వహించనున్నారని అన్నారు. అతి తక్కువ ఖర్చుతో వైద్యాన్ని పొందే అవకాశం ఈ సెంటర్ ద్వారా ఉందని తెలిపారు. మనం అనేకరకాల ఆహారాల లతో రోజుకు రోజుకు రోగాల బారిన పడుతున్నామన్నారు. విచిత్రమైన జబ్బులు మనిషి మనిగడలకు ప్రశ్నార్ధంగా మారుతున్నాయని ఆహారపు అలవాట్లలో మార్పు రావాలని. అలాంటి మార్పు కోసమే సిద్ధార్థ ప్రకృతి ఆరోగ్య కేంద్రాలు ప్రయత్నం చేస్తున్నాయని తెలిపారు. మనిషి . ప్రజలు ప్రారంభ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## కేటీపీఎస్ 5 వ దశలో ప్రమాదం... ఒకరి మృతి...





**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచ లోని కేటీపీఎస్ 5వ దశలో ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. శుక్రవారం కేటీపీఎస్ 9వ యూనిట్ టర్బైన్ వద్ద విధులు నిర్వహిస్తున్న సుబ్బారావు అనే ఆర్టిజన్ కార్మికుడు, నైట్రోజన్ సిలిండర్ పేలడంతో అక్కడికక్కడే మరణించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేటీపీఎస్ (కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్) 5వ దశలోని 9వ యూనిట్ వద్ద ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. టర్బైన్ ప్రాంతంలో పనులు జరుగుతుండగా, ఒక్కసారిగా నైట్రోజన్ సిలిండర్ పెద్ద శబ్దంతో పేలిపోయింది. ఈ ప్రమాదంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికుడు సుబ్బారావు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే సహచర కార్మికులు సుబ్బారావును ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు, కానీ అప్పటికే ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనపై కేటీపీఎస్ అధికారులు విచారణకు ఆదేశించారు. ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ ఘటనతో కేటీపీఎస్ కార్మికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ప్లాంట్లలో భద్రతా ప్రమాణాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుడు సుబ్బారావు కుటుంబానికి న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. సుబ్బారావు మృతితో ఆయన కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది.

## మండలంలో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) :** అన్నపురెడ్డిపల్లి మండలంలోని పలు పంచాయతీ గ్రామాల్లో శుక్రవారం అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పర్యటించి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 3 కోట్ల 74 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. అన్నపురెడ్డిపల్లి లో నూతనంగా అంగన్వాడి భవనం ,శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో భక్తుల కొరకు నూతనంగా మరుగుదొడ్ల నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. రాజాపురం గ్రామంలో లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించే క్రమంలో ఆ గ్రామానికి చెందిన పలువురు మహిళలు ఇందిరమ్మ ఇల్లు రాలేదని వాళ్ళ ఇంటి పరిస్థితి చూపించి ఇందిరమ్మ ఇల్లు కు ఎంపిక చేయాలని ఎమ్మెల్యే ను వేడుకున్నారు. రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామానికి సిమెంట్ రోడ్ల నిర్మాణం చేశావని రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాన్సీ విగ్రహం ఏర్పాటు చెయ్యాలి

**మాజీ ఎమ్మెల్యే పొదెం.. ఎమ్మెల్యే తెల్లం చొరవ చూపాలి**

**జిల్లా మాల మహానాడు జనరల్ సెక్రెటరీ అల్లాడి పొలు రాజు...**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాన్సీ విగ్రహాన్ని భద్రాచలం లో ఏర్పాటు చేయాలని మా ల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌ ల్ రాజు అన్నారు.మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాన్సి విగ్రహన్నీ ఏర్పాటు చేయుటకు స్థానిక మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య చొరవ తో తెప్పించి ఒక సంవత్సరకాలం అయినా ఇంకా అంబేద్కర్ సెంటర్లో విగ్రహ స్థాపనకు అని గడ్డంకులు వస్తున్నాయని, దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకట్ రావు, మాజీ శాసనసభ్యులు పోదెం వీరయ్య ఈ ఇరువురు కలిసి అంబేద్కర్ సెంటర్లో మహనీయుడు విగ్రహాన్ని ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకొనీ ఓ పండగలా జరిపి భద్రాచలం పట్టణంలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా విగ్రహాన్ని స్థాపించాలని, మహనీయుడు విగ్రహ స్థాపన కొరకు సంఘాలన్నీ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బర్ల రామకృష్ణ చీకటి దసింబాబు దామళ్ళ సత్యం బర్ల భవాని అల్లాడి సుహాసిని శ్యాము వీరబాబు తుమ్మల రాణి శిరీష సత్యవతి అరుణ కార్తిక్ కొంగ దిలీప్ సామేలు సామి ఏసు శాంతి రాజు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# కేయూ డిగ్రీ 6వ సెమిస్టర్ ఫలితాలలో భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రేడ్‌ల సునామి




**భద్రాచలం,సూర్య(మేజర్ న్యూస్)–** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విడుదల చేసిన కేయూ 6వ సెమిస్టర్ ఫలితాలలో అత్యధిక గ్రేడ్లు అత్యధిక ఉత్తీర్ణతా శాతంతో ఫలితాల హోరు, మార్కుల జోరుతో డివిజన్లోనే అగ్ర గ్రామిగా నిలిచిందనీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ మిల్టన్ అన్నారు. శుక్రవారం అత్యుత్తమ గ్రేడులు సాధించిన బిఎస్సి ఎం సిసియస్ హరిహరన్ 8.75, బీఎస్సీ లైఫ్ సైన్స్ ఏ అరుణకుమారి 8.70, బీకాం ఎస్ కే యాసిన్ ,8.41, బిఎ.. బి రోహిణి 7.9, గ్రేడ్ పాయింట్లు సాధించినారనీ, అంతేకాక ఇటీవల నిర్వహించిన ఏపీ పీజీ సెట్‌లో కళాశాల విద్యార్థిని వి.లహరి సెరికల్చర్ లో స్టేట్ 6వ ర్యాంక్ అలాగే తెలుగు సబ్జెక్టులో జె.మాధురి స్టేట్ 36 ర్యాంక్ సాధించి కళాశాలకు వన్నెతెచ్చినారనీ, ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను ప్రిన్సిపల, అధ్యాపక బృందం అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు కొత్తగూడెం క్లబ్‌లో బహుజన సంఘాల సన్నాహక సమావేశం

**కొత్తగూడెం అర్బీ, సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బి.సిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన తర్వాత అసెంబ్లీలో తీర్మాణం చేసి, పార్లమెంటుకు పంపి చేతులు దులుపుకొని స్థానిక సంస్థల ఎన్నికలకు రావాలని చూస్తుందని బహుజన సంఘాల ఐక్య వేదిక తాండ్ర వెంకటేశ్వర్లు, భూపతి శ్రీనివాస్ లు అన్నారు.శుక్రవారం ఏర్పాటు చేసినసమావేశంలో వారు మాటలాడుతూ కాంగ్రెస్ పార్టీ బి.సి.లను మోసం చేస్తుందని ఆరోపించారు.ఈ మేరకు మేదావులు, రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, సామాజిక ఉద్యమకారుల సారథ్యంలో శనివారం సాయంత్రం 6.00 గం.లకు కొత్తగూడెం క్లబ్లో బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఏకైక నినాదంతో భవిష్యత్తు కార్యచరన కొరకు సన్నాహక సమావేశం బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరు హాజరు కావాల్సిందిగా కోరారు.

# కొండరెడ్ల గిరిజనుల అభివృద్ధికి నిధులు విడుదల





**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** కొండ కోనల్లో నివసించే కొండ రెడ్ల గిరిజనుల సంక్షేమానికి గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాలు పూసుకుంటా, గోగుల పూడి గ్రామాలలో కొండరెడ్ల గిరిజనుల అభివృద్ధి కొరకు విడుదల చేసిన నిధులు సక్రమంగా వినియోగించి వారి అభివృద్ధికి బాటలు వేయాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ టు గవర్నర్ ఆఫ్ తెలంగాణ దాన కిషోర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ గవర్నర్ రాజభవన్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐటీడీఏ పీవో రాహుల్ తో కొండరెడ్ల గిరిజన గ్రామాలలో కల్పిస్తున్న మౌలిక వసతులపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దమ్మపేట మండలం లోని పూసుకుంట, అశ్వరావుపేట మండలంలోని గోగులపూడి గ్రామాలలో కొండ రెడ్ల సంక్షేమానికి రూ 48 లక్షల 17వేలు శాంక్షన్ చేయడం జరిగిందని వాటిని కేవలం కొండరెడ్ల కుటుంబాలలోని రైతులకు, నిరుద్యోగ యువతీ యువకులకు, గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు వినియోగించాలని అన్నారు. ఇప్పటివరకు రెండు గ్రామాలు కలిపి 11 రకాల పనుల కోసం నిధులు ఖర్చు చేసినట్లు తెలియజేశారని, వాటి పురోగతి, కొండరెడ్ల గిరిజన యువతి యువకులు రైతులు ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నాది వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అలాగే భద్రాచలం మారుమూల ప్రాంత గిరిజనుల కొరకు ఆరోగ్య పరిరక్షణ పరంగా రెడ్ క్రాస్ సొసైటీకి నిధులు విడుదల చేయడం జరిగిందని వాటిని గిరిజనులకే వినియోగించేలా చూడాలని అన్నారు. నిధులు వృధా కాకుండా తప్పనిసరిగా కొండరెడ్ల గిరిజన కుటుంబాల జీవనోపాధికి ఖర్చు చేయాలని అన్నారు.పూసుకుంట, గోగులపూడి గ్రామాలలో ఉన్న కొండరెడ్ల గ్రామాలలో ఉన్న నిరుద్యోగులకు రెండు టెంట్ హౌస్ లు రూ 10 లక్షల వ్యయంతో అందించడం జరిగిందని, రైతులకు రెండు పవర్ టిల్లర్లు 20 సోలార్ పంపుసెట్లు, ఫైవ్ కె వి జనరేటర్ గుబ్బల మంగమ్మ దేవస్థానం కు 15 రోజులలో అందిస్తామని, గోగుల పూడి గ్రామంలోని నిరుద్యోగ యువతీ యువకులకు వెదురుతో కళాఖండాలు తయారు చేసే తొమ్మిది మిషన్లు, అగరబత్తి మిషన్ ఒకటి, సాంబ్రాణి కప్పుల మిషన్ ఒకటి వర్క్ ఆర్డర్ కోసం ప్రతిపాదనలు పంపామని 15 రోజులలో వాటిని అమరుస్తామని, అంతేకాకుండా ఆ గ్రామాలలోని మహిళలకు తేనెటీగల పెంపకం, అగరబత్తిన తయారీ, వెదురుతో వివిధ రకాల వస్తువుల తయారీ శిక్షణ ఇచ్చి వాటి ఉత్పత్తులు చేయడానికి సౌకర్యం కల్పిస్తున్నామని పిఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ కి తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న ములకలపల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

**సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి జిల్లాకు సాగునీరు అందించాలి**

**సీతారామ సాగునీటిని సాధించేవరకు బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది**

**కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) –** సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి జిల్లాకు సాగునీరు అందించకుండా పక్క జిల్లాలకు తరలించడం సరికాదని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. ముందుగా భద్రాద్రి జిల్లాకు సాగునీరు అందించాకే ఇతర ప్రాంతాలకు తరలించాలని ప్రభుత్వానికి సూచనలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాలతో.. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు ఈనెల 30న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ములకలపల్లి మండలం పూసుగూడెం వద్ద జరిగే కాంగ్రెస్ ప్రభుత్వ పిండ ప్రధాన కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భద్రాద్రి జిల్లా రైతాంగం పై దృష్టి సారించాలని కోరారు. ఇటీవల ములకలపల్లి మండలం పూసుగూడెం వద్ద హెలికాప్టర్ లో వచ్చి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి హంగు ఆర్భాటంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించారని గుర్తు చేశారు. కానీ ఇప్పటివరకు సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో ఏ ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందలేదన్నారు. ఇది చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి నిదర్శనం అని, ఎక్కడైతే ఈ చేతకాని ముఖ్యమంత్రి ప్రాజెక్టును ప్రారంభించారో .. అక్కడే ఈనెల 30న కాంగ్రెస్ ప్రభుత్వానికి పిండప్రదానం చేయాల్సిందిగా జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపునిచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరిని కొనసాగిస్తే జిల్లా రైతుల పక్షాన దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఈనెల 30న ములకలపల్లి మండలం పూసగూడెం వద్ద జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కోరారు.

# లావుడ్యా పాత్లి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కాపు సీతాలక్ష్మి



**సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్) –** సుజాతనగర్ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ తల్లిమృతి చెందారు.ఈ క్రమంలో సత్యనారాయణ కుటుంబాన్ని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, చుంచుపల్లి మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ శుక్రవారం పరామర్శించారు.కన్నీటి పర్యంతమవుతున్న సత్యనారాయణ కుటుంబాన్ని ఓదార్చారు. అన్ని విధాల అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నెహ్రూ, శోభన్, రాందాస్, బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ నాయకులు ఖాజా భక్ష్, ఎస్సీ సెల్ రామిళ్ళ మధు, ఎస్టీ సెల్ పూర్ణచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్ టీయూ సిలో చేరిన పీవీకే 5 ఉద్యోగులు

### ఆహ్వానించిన వైస్ ప్రెసిడెంట్ రజాక్





**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5లో ఇతర యూనియన్ లలో పనిచేయుచున్న యువ కార్మికులు శుక్రవారం ఐఎన్ టీయుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్ టీయుసి యూనియన్ లో భారీగా చేరారు. పీవీకే 5ఆవరణలో పిట్ సెక్రటరీ చిలక రాజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ లో చేరినవారికి వైస్ ప్రెసిడెంట్ రజాక్ కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ ఐఎన్ టీయుసి యూనియన్ కేంద్ర అధ్యక్షులు సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండదండలతో యూనియన్ మీద వున్న నమ్మకంతో చేరిన యువ కార్మికులు యూనియన్లో క్రియాశీలక పాత్ర పోషించి యూనియన్ కు మంచి పేరు తేవాలని కోరారు. యూనియన్ లో చేరినవారిలో బానోత్ హుస్సేన్, ఎల్ అఖిల్, ఎల్ శివ, బి రవీందర్, బి వెంకన్న, బి నరేష్, ఎల్ ఈశ్వర్, సుధాకర్, ఎల్ గణేష్, టీ బాలకృష్ణ, బొక్క సందీప్ ఉన్నారు. ఈ కార్యక్రమం లో బూటుక రాజేశ్వర్ రావు, గౌస్, సకినాల సమ్మయ్య, పోశం శ్రీను, మల్లారపు కొమరయ్య, సీతారాం, వీరన్న, బాలు, వల్లలా సంబమూర్తి, రామస్వామి, కొమ్ము సాంబయ్య, ఘన్ శ్యామ్,రామ్మోహన్ రావు, ఎన్ వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీనాయకులు నాగరాజు, రాజేశ్వర్ రావు, పాల్గొన్నారు.

# కరెగట్టు సారెకల్ మంచినీటి సమస్యకి శాశ్వత పరిష్కారం

### కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** కారె గట్టు సారెకల్ మంచినీటి సమస్యకి శాశ్వత పరిష్కారం చూపారు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.కారగట్టు దగ్గర 90 కే ఎల్ సంపు పంప్ హౌస్ కి రూ 45 లక్షల నిధులతో శుక్రవారం శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాల్వంచ మండలంలో మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సమస్యకి పరిష్కారం చేయడం జరిగింది అని అన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు. అధికారులు తక్షణమే పారిశుద్ధ పనులు మెరుగుపరిచి అంటు వ్యాధులు మలేరియా, డెంగు, టైఫాయిడ్ లాంటి విష జ్వరాల చొక క ముందే అధికారులు గ్రామాల్లో బీజింగ్ పౌడర్ దోమల మందు కొట్టించాలని ఆదేశించారు. హెల్త్ క్యాంపులు నిర్వహించి అన్ని రకాల పరీక్షలు చేసి ప్రజలును విష జ్వరాల బారిన పడకుండా చూడాలని అధికారులును ఆదేశించారు.ఈ కార్యక్రమంలో .ఎంపీ.డీ.ఓ విజయ్ భాస్కర్ రెడ్డి మిషిని భగీరథ డిఈ సత్య సాయి రూరల్ ఎస్సై సురేష్, వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ముత్యాల విశ్వనాథం నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, అడుసు మిల్లి సాయిబాబు, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి మధు, ఏఐటియుసి నాయకులు దుగ్గిరాల సుధాకర్, నిమ్మల రాంబాబు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, చెరుకూరి శేఖర్ బాబు, కొంగర అప్పారావు, బానోత్ రంజిత్, చిల్లా కృష్ణ, సంచలపురి శ్రీనివాసరావు, వైయస్ గిరి, కుర్రు రమేష్, రామడుగు రామాచారి, లాల్ పాషా, ఎంద్రాతి రవి, నురా గురుమూర్తి,.ముగితే వెంకటముత్యం,కోరేం చంద్రశేఖర్, బానోత్ రవి, వరుసు సారయ్య, షేక్ ఖాసిం, మిత్రపక్షాల నాయకులు పాల్గొన్నారు.

# జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలి : సిఐటియు



**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్ )-** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జూలై 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు కొమరం కాంతారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పాకులాడుతూందన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలతో కార్మికులకు కనీస వేతనం చట్టం అమలు కావట్లేదని ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ 12 గంటల నుంచి 18 గంటల పని చేయాలని కార్మికుల శ్రమను దోచుకునే విధంగా చట్టాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గ్రామ పంచాయితీల కార్మికులకు పెండింగ్ లేకుండా నెలవారి వేతనాలను అందించేందుకు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామని చెప్పి ఇప్పటికే రెండు నెలల వేతనం పెండింగ్లో ఉందన్నారు. గ్రామపంచాయతీలో తగినంత సిబ్బంది లేక పారిశుద్ధ్యం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉండేలా తయారవుతుందని వర్షాకాలం సమీపిస్తున్న వేళ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని, జీవో నెంబర్ 51 సవరించి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని , గ్రీన్ అంబాసిడర్ లాగా పనిచేసిన వారికి పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సమ్మెకు సంబంధించిన నోటీసు సమస్యలతో వినతి పత్రం మండల పంచాయితీ అధికారి మారుతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గుమ్మడవెల్లి కృష్ణ ,ఉప్పలి సాంబశివరావు, ధనంజయ్, రమేష్, సాంబశివరావు, ప్రశాంత్ ,శ్రీను, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# డిపెండెంట్ ఉద్యోగులకు 10వ తరగతి మెమో ఆధారంగా సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

### టిబిజికేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీర భద్రం



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** డిపెండెంట్ ఉద్యోగులకు వారి 10వ తరగతి మెమో ఆధారంగా ఉన్న పేర్లతో సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని టిబిజికేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బాబుక్యాంప్ మాజీ ఎంపీటీసీ కూసన వీర భద్రం డిమాండ్ చేసారు శుక్రవారం సింగరేణి యాజమాన్యం స్ట్రక్చరల్ మీటింగ్ సింగరేణి ప్రధాన కార్యాలయం లో నిర్వహించకుండా ఇల్లందు గెస్ట్ హౌస్ లో నిర్వహించారు. ఈ క్రమంలో డిపెండెంట్ 10వ తరగతి మెమో ఆధారంగా పేరు మార్పు ఉద్యోగులు మీటింగు ను అడ్డుకుంటారని టిబిజికేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీర భద్రం ఆధ్వర్యంలో డిపెండెంట్ ఉద్యోగులు ర్యాలీగా ఇల్లందు గెస్ట్ హౌస్ కి వెళ్ళారు. ఈ క్రమంలో సింగరేణి ఎస్ అండ్ పిసి, పోలీసు సిబ్బంది వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కూసన మాట్లాడుతూ 2022 లో ఆర్ఎల్సి సమక్షంలో అన్నీ యూనియన్ల సాక్షిగా డిపెండెంట్ ఉద్యోగులకు వారి 10వ తరగతి మెమో ఆధారంగా పేరు మార్పుకు అంగీకరించిందన్నారు. కానీ ఇప్పుడు యాజమాన్యం ఆ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ విజిలెన్స్ వారిచే విచారణ చేయిస్తూ కాలయాపన చేస్తున్నదని, ఈ సాగతీత ధోరణితో ముగ్గురు యువకులు ఉద్యోగము రాదేమో అన్న భయముతో బలవర్మరణం పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా యాజమాన్యం తాత్సారం చెయ్యకుండా సమస్య పరిష్కారం చేసి డిపెండెంట్ ఉద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శివ,నవీన్,తోగురు రాజశేఖర్,పవన్,పాషా తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వైద్యశాలలో సమస్యలు పరిష్కరించాలి

### హాస్పిటల్లో ఖాళీలు వెంటనే భర్తీ చేయాలి

### పర్చేజ్ విధానంలో సరళీకరణ అవసరం

### ఏబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యుడు మాధవ నాయక్





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి వైద్యశాలలో సమస్యలు పరిష్కరించాలని, హాస్పిటల్లో స్పెషలిస్ట్ డాక్టర్లు, ఫార్మసిస్టులు, ఆయాలు, స్వీపర్ల ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని ఏబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యుడు పి. మాధవ నాయక్ కోరారు. శుక్రవారం బీఎంఎస్ భవన్లో జరిగిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశం కార్పొరేట్ ఉపాధ్యక్షులు జి.వి. కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన మాధవ నాయక్ మాట్లాడుతూ సింగరేణి వైద్యశాలలో గత కొంతకాలంగా మానవ వనరుల (మ్యాన్ పవర్) లోపం తీవ్రమైన సమస్యగా మారిందని పేర్కొన్నారు. స్పెషలిస్ట్ డాక్టర్లు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆయాలు, స్వీపర్లు వంటి కీలక విభాగాలలో అనేక పోస్టులు ఖాళీగా ఉండటంతో, నాణ్యమైన వైద్య సేవలపై ప్రభావం చూపుతోందన్నారు. ముఖ్యంగా ఫార్మసీ విభాగంలో సుమారు 38 పోస్టులు ఖాళీగా ఉండటం, అలాగే రిటైర్ అయిన సిబ్బంది స్థానాల్లో భర్తీలు చేపట్టకపోవడం వల్ల, మిగతా ఉద్యోగులపై పని భారం అధికమైందన్నారు. ఆయాలు, స్వీపర్ల కొరత కారణంగా హాస్పిటల్ శుభ్రతపై ప్రభావం పడుతోందని అన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని, వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలానే మందులు, వైద్య పరికరాల కొనుగోలు విధానంలో సరళీకరణ అవసరమని, ప్రస్తుతం వందల కోట్ల విలువ గల మైనింగ్ కాంట్రాక్టులకు వర్తించే రివర్స్ టెండరింగ్, నేగోషియేషన్ వంటి సంక్లిష్ట ప్రక్రియలను, మందుల కొనుగోలుకూ వర్తింపజేస్తున్న కారణంగా నాణ్యమైన మందుల సరఫరాలో జాప్యం ఏర్పడుతోందన్నారు. వైద్య పరికరాల విషయంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. దీంతో, సమయానికి పరికరాలు అందక, వైద్య సేవలపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు.సింగరేణి యాజమాన్యం, మందులు,వైద్య పరికరాల కొనుగోలుకు ప్రత్యేకంగా సరళీకృత విధానాన్ని రూపొందించి, సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. ఇందువల్ల కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందించే మార్గం మరింత వేగవంతం అవుతుందని అభిప్రాయపడ్డారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ, త్వరలో యాజమాన్యానికి మెమోరాండం సమర్పించాలనే తీర్మానాన్ని ఈ సమావేశం ఆమోదించింది.ఈ సమావేశంలో టీ.ఎస్. పవన్ కుమార్ (చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యుడు), రామ్‌సింగ్ (యూనియన్ ఉపాధ్యక్షుడు), మోగిలిపాక రవి (కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు), ఊట్ల గణేష్ (కార్పొరేట్ సెక్రటరీ), నాగప్రసాద్ (కొత్తగూడెం ఏరియా కార్యదర్శి), నాయకులు ఎం. శ్రీనివాస్, నరేందర్, మూర్తి, ఐ . నాగేశ్వరరావు, శ్యాం ప్రసాద్, అయితా రవి, ఠాగూర్, తదితరులు పాల్గొన్నారు.